# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -69 శుక్రవారం 29-12-2023 పేజీలు -4. వెల రూ.2/-





## విజయ్‌కాంత్ మృతికి టాలీవుడ్ దిగ్భ్రాంతి

## 16వ రోజూ కొనసాగిన సమ్మె

- ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి యత్నం
-నినాదాలు చేస్తూ వినతిపత్రాల సమర్పణ
-పలుచోట్ల అరెస్ట్ చేసి అడ్డుకున్న పోలీసులు




వివరాలు 2లో


## పైలట్ తప్పిదం..

రన్‌వే అనుకొని నదిపై ల్యాండ్ అయిన విమానం




వివరాలు 2లో


## సమర్థవంతంగా పని చేశాం..

- 2023లో నేరాలు తగ్గాయి
-ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి




వివరాలు 2లో


## మీ విభేదాలతో పార్టీకి నష్టం

- 30 సీట్లు వస్తాయనుకుంటే 8తో సరిపెట్టారు
- పార్లమెంట్ ఎన్నికల్లో అయినా కలసి పనిచేయండి
- పార్టీ శ్రేణులకు అమిత్ షా క్లాస్



హైదరాబాద్,డిసెంబర్ 2 **జనవాహిని**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మీలో విభేదాలే పార్టీ కొంప ముంచాయని అన్నారు. అనుకున్న సీట్లు సాధించలేదని.. 30 సీట్లు వస్తాయని ఆశించామని పేర్కొన్నారు. వర్గ విభేదాల కారణంగానే నష్టపోయామని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన అమిత్ షా.. హైదరాబాద్ లోని నోవాటెల్‌లో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్గ విభేదాలు లేకుండా కలిసి పనిచేయాలని రాష్ట్ర బీజేపీ నేతలకు వార్నింగ్ ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కలసికట్టుగా ఎక్కువ సీట్లు సాధించేందుకు పాటుపడాలన్నారు. వర్గ విభేదాల వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయామని ముఖ్య నేతలకు అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. విభేదాలు లేకుండా కలిసి పనిచేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్నన్ని సీట్లు సాధించలేదు. లోక్‌సభ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి. రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ సీట్లు గెలిచేందుకు కృషి చేయాలి. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ పార్టీకి నష్టం చేయకండి..

## తెలంగాణలో ప్రజాపాలన సందడి

- ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ
- మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కార్యక్రమంలో
- తమది దొరల ప్రభుత్వంకాదన్న డిప్యూటీ సిఎం భట్టి
- ప్రజా ప్రభుత్వంగా పనులు నెరవేరుస్తామన్న దామోదర


- మిగతా 2లో పేజీలో












హైదరాబాద్,డిసెంబ్28**జనవాహిని**
మొదలయ్యింది. పలు జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపుర్ మెట్‌లో 6 గ్యారెంటీలకు సంబంధించి 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ప్రజలెవరకూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, ఇది దొరల ప్రభుత్వం కాదని ప్రజల ప్రభుత్వమని అన్నారు. మా పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని, పథకాలు అందిస్తామనే ప్రభుత్వం తమది కాదని చెప్పారు. 'పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదు. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మాది. ప్రజాపాలన అందిస్తామని చెప్పి ఒప్పించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. మేం ఇచ్చిన 6 గ్యారెంటీలను ప్రజల సమక్షంలోనే అమలు చేస్తున్నామని వివించారు. ప్రజల వద్దకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. అర్హులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి వంద కుటుంబాలకు ఓ కౌంటర్ పెట్టి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఈ రాష్ట్ర సంపదను

## అర్హులకు సంక్షేమ పథకాలు

- విశ్వసనీయతకు మారుపేరుగా వైసిపి నిలుస్తోంది
- ప్రభుత్వ కార్యక్రమాల్లో పొరపాట్లకు తావీయరాదు
- ప్రతిష్టాత్మకంగా పెన్షన్లు, చేయూత, అంబేడ్కర్ విగ్రహావిష్కరణ
- కలెక్టర్లతో సమీక్షించిన సిఎం జగన్





అమరావతి,డిసెంబర్28**జనవాహిని**
అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, విశ్వసనీయతకు మారుపేరుగా వైసిపి ఉండాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లతో చర్చించారు. జనవరిలో 3, ఫిబ్రవరిలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నాం.. ఎక్కడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలి.. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్‌లాంచ్ కార్యక్రమాలు ఉంటాయి.. అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలన్నారు. జనవరి 1వ తేదీ నుంచి వైయస్సార్ పెన్షన్


- మిగతా 2లో పేజీలో


## చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే

- క్రీడల్లో పోటీతత్వం అలవర్చుకోవాలి
-ఫుట్‌బాల్ పోటీల ప్రారంభంలో హరీష్ రావు



సిద్దిపేట,డిసెంబర్ 2**జనవాహిని**
చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విద్యతోపాటు క్రీడల్లో పోటీతత్వం అలవర్చుకోవాలని సూచించారు. చదవుతోపాటు ఆటల్లో ప్రతిభ చూపించినవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. సిద్దిపేట ఫుట్‌బాల్ స్టేడియంలో ఇంటర్‌స్కూల్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని జాతీయ స్థాయి ఆటలకు సిద్దిపేట


- మిగతా 2లో పేజీలో





## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల..

- ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29వ తేదీ నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం
- ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

రూ.3వేలకు పెంపు.. రూ.3 వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నాం.. విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నాం.. జనవరి 1 నుంచి 8వ తేదీ వరకూ పెన్షన్ల పెంపు కార్యక్రమం ఉంటుంది. ఇప్పుడు నెలకు రూ.1950 కోట్ల ఖర్చు చేస్తున్నాం.. గతంలో పెన్షన్ల సంఖ్య 39 లక్షలు, ఇప్పుడు 66 లక్షలు ఉన్నారు.

ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారు మిగిలిపోకూడదు, ప్రతి ఒక్కరికీ కూడా మంచి జరగాలన్నారు. రెండో కార్యక్రమం జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం.. జనవరి 23 నుంచి 31 ఆసరా కార్యక్రమం జరుగుతుంది. నాలుగో కార్యక్రమం వైయస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుంది.. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.. అర్హత ఉండీ ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బై యాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుంది. మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరికీ 8 రోజులపాటు పెంచిన పెన్షన్లతో పెన్షన్ కానుక కార్యక్రమం జరుగుతుంది. ఆసరా కోసమే రూ.25,570 కోట్లు ఖర్చు చేశాం.. మూడు విడతలుగా ఇప్పటికే రూ.19,,195 కోట్లు ఇచ్చాం.. చివరి విడతగా 6,394 కోట్లు ఇస్తున్నాం.. జనవరి 23 నుంచి 31వ తారీఖు వరకూ కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.. ఈ కార్యక్రమం ద్వారా 78.94 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారు. మహిళల్లో సుస్థర జీవనోపాథి కల్పించాలన్నదే ఆసరా, చేయూత పథకాల ఉద్దేశం అన్నారు. పెన్షన్ కానుక, ఆసరా, చేయూత లబ్దిదారుల విజయగాథలను వీడియోల రూపంలో పంపాలి.. పంపిన వాటిలో అత్యుత్తమమైన వాటికి ఈ బహుమతులు ఇస్తాం.. ఇవి మరికొందరిలో స్ఫూర్తిని పెంచుతాయి. ఇక, జనవరి 19 విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.

రూ.404 కోట్లతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం.. సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా ఈ విగ్రహాన్ని నిర్మిస్తున్నాం. సచివాలయం స్థాయి నుంచి రాష్ట్రస్థాయివరకూ సామాజిక న్యాయ నినాదం వినిపించాలి. ఈ మార్పునకు ప్రతిరూపంగా అంబేద్కర్ విగ్రహం నిలుస్తుందని సీఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఎవ్వరూ కూడా ఇబ్బందులు పడకూడదని ఎప్పుడూ లేని విధంగా వాలంటీర్ సచివాలయ వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. ఆదివారమైనా, పండుగైనా సరే ఒకటో తారుఖీన చిక్కటి చిరునవ్వుతో పెన్షన్‌ను ఇంటివద్దే ఇచ్చే పరిస్థితిని, మార్పును తీసుకురాగలిగాం. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ మార్పును తీసుకురాగలిగాం. ఈ మార్పును ఎలా తీసుకు రాగలిగామన్నది ప్రతి గడపకూ తెలియజేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచింది. ఈ సందేశం ప్రతి ఒక్కరికీ చేరాలి. పెన్షన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా నేను 3వ తేదీన కాకినాడలో పాల్గొంటున్నాను

. అవ్వాతాతలు వేచిచూసే పరిస్థితి లేకుండా 1వ తేదీనే ప్రారంభం అవుతుంది. ప్రజా ప్రతినిధులు అందరూ కూడా పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. ఎమ్మెల్యేలు ప్రతి మండలంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. దీనిపె షెడ్యూలు చేసుకోవాలి. 8 రోజులపాటు పెంచిన పెన్షన్లతో పెన్షన్ కానుక కార్యక్రమం జరుగుతుంది. పెన్షన్‌తోపాటు నా తరఫున లేఖను కూడా లబ్దిదారులకు అందించాలి. అలాగే నేను ఇచ్చే వీడియో సందేశం కూడా లబ్దిదారులకు చేరవేయాలి. ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, ఉత్సహవంతులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. చరిత్రలో ఎప్పుడూ కూడా అవ్వాతాతలను ఈ విధంగా పట్టించుకున్న ప్రభుత్వం లేదు. వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నాం. దీనికోసం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను నెలకొల్పాం. దేశంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ డబ్బు ఇవ్వలేదు. మనం చెప్పిన మాటను నెరవేర్చాలా మన ప్రభుత్వం కృతనిశ్చయంతో అడుగులు వేసింది. ఇచ్చిన హామీని మనసా వాచా అమలు చేయడానికి ఎంతగా కష్టపడ్డామో అందరికీ తెలిసిందే. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రతి లబ్దిదారులకు తెలియాలి. ఏడాదికి దాదాపు రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని సీఎం తెలిపారు.

మన ప్రభుత్వం రాకముందు పొదుపు సంఘాలు పూర్తిగా కుదేలై పోయాయి. ఏ గ్రేడ్, బి గ్రేడ్ సంఘాలు మరింతగా పడిపోయాయి. 18శాతం పైచిలుకు అక్కౌంట్లన్నీకూడా అవుట్ స్టాండింగ్, ఎన్‌పీఏల స్థాయిలోకి వెళ్లిపోయాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలైపోయింది. మనం వారికి చేయూత నిచ్చి ఆసరా,
సున్నావడ్డీ, చేయూత, అమ్మ ఒడి పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టగలిగాం. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారితను సాధించగలిగాం. క్రమం తప్పకుండా ప్రతి ఏటా లబ్దిదారులకు అందించగలిగాం. అందుకనే ఈరోజు పొదుపు సంఘాల్లో ఎన్‌పీఏలు 0.3శాతానికి చేరాయని అన్నారు.

## మీ విభేదాలతో పార్టీకి నష్టం

(మొదటి పేజి తరువాయి)



పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలంటూ తెలంగాణ బీజేపీ ముఖ్య నేతలకు ఆ పార్టీ అగ్రనేత అమిత్‌షా క్లాస్ పీకారు. పార్టీ ముఖ్య నేతలతో అమిత్‌షా సమావేశం హాట్‌హాట్ సాగింది. నేతల మధ్య గ్యాప్ అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతీ సింది.. ఇది రిపీట్ కావొద్దంటూ షా హెచ్చరి ంచారు. ఎంపీ టికెట్ ఆశావహు ం, వారి బలబలాలపైన ఆరా తీసిన అమిత్ షా.. సిట్టింగ్ ఎంపీలకు అదే స్థానంలో పోటీ చేసేందుకు గ్రీన్ స్నిగల్ ఇచ్చారు. నాలుగు ఎంపీ స్థానాలు మినహా మిగిలిన స్థానాల్లో పార్టీ పరిస్థితిపై కూడా ఆయన ఆరా తీశారు. సిట్టింగ్ ఎంపీలకే మరోసారి అవకాశం కల్పిస్తాం. మిగిలిన చోట్ల సర్వేల ఆధారంగా అవకాశం ఇస్తాం. ఈసారి అభ్యర్థులను త్వరగా ప్రకటిస్తాం అని అమిత్ షా తెలిపారు. అంతకు ముందు శంషాబాద్ విమానాశ్రయంలో అమిత్ షాకు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల రాజేందర్ స్వాగతం పలికారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు, అక్కడి నుంచి నోవాటెల్ హోటల్‌కు చేరుకున్న అమిత్‌షా.. పార్టీ ముఖ్య నేతలతో భేటీ అ య్యారు. అసెంబ్లి ఫలితాలపై సమీక్ష, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరిం చాల్సిన వ్యూహం, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర, అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట అంశాలపైనా ఆయన రాష్ట్ర పార్టీ నేతలతో సమీక్షించారు. అంతకుముందు భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వాగతంపలికితీర్థప్రసాదాలు అందించారు.

## తెలంగాణలో ప్రజాపాలన సందడి

(మొదటి పేజి తరువాయి)



ప్రజలకు అందిస్తాం.ప్రతి ఊరిలోనూ కౌంటర్ ఉంటుంది. జనవరి 6 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారని భట్టి వెల్లడించారు. మనది ప్రజల ప్రభుత్వమని దొరల ప్రభుత్వం కాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, తాను పాదయాత్ర చేస్తున్న సమయంలో మహిళలు వారి సమస్యలు చెప్పుకున్నారని, ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మనదన్నారు. తొమ్మిదేళ్లలో ఒక రేషన్ కార్డుకు దరఖాస్తు తీసుకోలేదని, ప్రజాపాలన అందిస్తామని చెప్పి ప్రజలను ఒప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేశామని, తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదన్నారు. ప్రజలు దగ్గరకు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేస్తున్న కార్యక్రమమే ప్రజాపాలన అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎంఎల్ఏ మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ గౌతమ్, తదితరలు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది. అభయహస్తం గ్యారంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. మెదక్ జిల్లాలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తుందన్నారు. ప్రభుత్వం మీ ముందు వచ్చిందని... మీ దరఖాస్తులు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వాలు అంటే ప్రజలు నిర్ణయించి అధికారం ఇస్తారన్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## 16వ రోజూ కొనసాగిన సమ్మె

విజయవాడ,డిసెంబర్27: అంగన్వాడీల సమ్మె 16వ రోజుకు చేరడంతో పాటు బుధవారం వారు ఎమమెల్యేల ఇల్ల ముట్టడికి యత్నించారు. మంగళవారం ప్రభుత్వం, అంగన్వాడీల సంఘాలకు జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరించింది. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి చేయాలని మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్ణయించారు. దీనిలో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇంటి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నివాసం వద్ద అంగన్వాడీ కార్యకర్తల ధర్నా చేపట్టారు. గత 16 రోజులుగా ఆందోళన మరియు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం రాయదుర్గంలో స్థానిక శాసనసభ్యులు ,రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నివాసం వద్ద గంటకు పైగా ధర్నా చేపట్టారు. ముందుగా పట్టణంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం నుండి రాయదుర్గం నియోజకవర్గం లోని ఐదు మండలాల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లతో కలిసి ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కనేకల్ రోడ్డు మీదుగా ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం ఎమ్మెల్యే ఇంటి ముందు గంటపాటు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ధర్నా అనంతరం ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే పిఏ కి అందజేసారు .ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం బాల రంగయ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల పట్ల అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్యపు ధోరణిపై నాయకులు మాట్లాడారు. కనీసం మీరైనా నోరు విప్పి తమ సమస్యలపై ప్రస్తావించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు ఆందోళన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఇంటిని ముట్టడించారు. అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటి ముందర బైఠాయించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బాలకృష్ణ నోరు విప్పాలి?.. తమ సమస్యలపై స్పందించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ్పీ, శ్రీనివాసులు, ఈ ఎస్. వెంకటేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి లావణ్య లు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నది తప్ప పరిష్కరించడం లేదన్నారు.

## సమర్ధవంతంగా పని చేశాం..

### 2023లో నేరాలు తగ్గాయి

### ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

గుంటూరు, సాక్షి: ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా పనిచేసిందని.. ఫలితంగానే నేరాలు తగ్గాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.గురువారం మంగళగిరి డీజీపీ కార్యాలయంలో ఇయర్ ఎండింగ్ ప్రెస్ మీట్ నిర్వహించి.. ఈ ఏడాది నమోదైన నేర గణాంకాల్ని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో నేరాల శాతం క్రమంగా తగ్గుతూ వస్తోంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది హత్యలు తగ్గాయి. అలాగే దొంగతనాలు తగ్గాయి. టూ వీలర్ దొంగతనాలు తగ్గాయి. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గ్యాంగులను పట్టుకున్నాం. జిల్లా ఎస్పీ నుండి కానిస్టేబుల్, హోమ్ గార్డుల వరకూ తమ కర్తవ్యాన్ని సమర్థవతంగా నిర్వర్తించారు అని కిందిస్థాయి ఉద్యోగుల్ని అభినందించారాయన.
రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాం. బ్లాక్ స్పాట్స్ గుర్తించి నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలపై ప్రమాదాలు తగ్గేలా చేశాం. 7.83 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయి అని అన్నారాయన.

మహిళలపై తీవ్ర నేరాలను భారీగా తగ్గించాం. మహిళలపై 168 మేజర్ కేసులను నేరుగా జిల్లా ఎస్పీలకు కేటాయించి పరిష్కరించాం. రేప్, పోక్సో, డౌరీ డెత్, మహిళా హత్యలపై జరిగిన నేరాలకు జీవిత ఖైదు శిక్షలు పడ్డ కేసులు 57.. 20ఏళ్లు శిక్ష పడిన కేసులు 49.. పదేళ్లు శిక్ష పడిన కేసులు 41.. ఏడేళ్లు శిక్ష పడినవి 15 కేసులు ఉన్నాయి. అలాగే.. వరకట్నం, పోక్సో కేసులు భారీగా తగ్గాయి.
ఎస్సీ, ఎస్టీ కేసులు 15.2 శాతం తగ్గాయి
లోక్ అదాలత్ లో 4,01,748 పెట్టీ కేసులు పరిష్కారం అయ్యాయి
సైబర్ నేరాలు గణనీయంగా 25శాతం తగ్గాయి

సోషల్ మీడియా మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు చేయడం మంచి ఫలితాలనిచ్చింది

ఎక్కువ సైబర్ నేరాలకు పాల్పడిన వారు రాజీకి వచ్చి క్షమాపణలు చెప్తున్నారు

బ్యాంకుల సమన్వయంతో సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేస్తున్నాం

యంగ్ ఆఫీసర్లకు సైబర్ నేరాల అరికట్టేందుకు అవసరమైన ట్రైనింగ్ ఇస్తున్నాం
రౌడీ షీటర్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం

మొత్తం 4 వేలమందిలో 1000 మంది జైల్లో ఉన్నారు

ఈ ఏడాదిలోనే 900 మంది రౌడీషీటర్లు కన్విక్ట్ అయ్యారు

200 మందిపై పీడీ యాక్ట్ లు నమోదు చేశాం
10వేల ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం

గంజాయి సాగు చేసేవారికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నాము

రాష్ట్ర ప్రభుత్వం 2లక్షల 52వేల ఎకరాలను ట్రైబల్స్ కు అందించిందిగంజాయి పెడలర్స్, స్మగ్లర్, కన్స్యూమర్స్ ఎవరినీ వదిలి పెట్టట్లేదుఈ మూడేళ్లలో 5లక్షల కేజీల సీజ్ గంజాయిని ధ్వంసం చేశాం ఏపీలో మావోయిస్టుల కదలికలు కూడా తగ్గాయి

క్రైమ్ గణాంకాలతో పాటు పోలీసుశాఖలో తీసుకున్న సంస్కరణలు, పోలీసు సంక్షేమం వంటి అంశాలపైనా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు.

## పైలట్ తప్పిదం..

### రన్‌వే అనుకొని నదిపై ల్యాండ్ అయిన విమానం

రష్యా, రష్యాలో ఘోర ప్రమాదం తప్పింది. 30 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ విమానం రన్‌వే అనుకొని పొరపాటున గడ్డకట్టిన నదిపై ల్యాండ్ అయ్యింది. అయితే నదిలోని నీరంతా పూర్తిగా గడ్డుకట్టుకుపోవడంతో ఎవరికి ఏ ప్రమాదం జగరలేదు.వివరాలు.. పోలార్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన సోవియెట్ కాలం నాటి ఏఎన్-24 విమానం రష్యాలోని యాకుత్స్క్ నుంచి గురువారం బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం జిర్యాంక ఎయిర్‌పోర్టులో దిగాల్సి ఉంది. అయితే ఈ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో మానాశ్రయంలోని రన్‌వేపై మంచు పేరుకుపోయింది. విపరీతమైన మంచు కారణంగా పక్కనే నది కూడా గడ్డకట్టి ఉంది. దీంతో పైలట్ గందరగోళానికి గురై ఎయిర్‌పోర్టు సమీపంలోని కోలిమా నదిపై విమానాన్ని ల్యాండ్ చేశాడు.
విషయం తెలుసుకున్న ఎమర్జెన్సీ అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగలేదు. పైలట్ తప్పిదం కారణంగానే విమానం నదిపై ల్యాండ్ అయ్యిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దీనిపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. గడ్డకట్టిన నదిపై విమానం ల్యాండ్ అవడం, అందులోని ప్రయాణికులను బయటకు తరలిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే

(మొదటి పేజి (తరువాయి)

వేదికగా నిలిచిందన్నారు. ఆటలు అదుర్స్ అనేలా అన్ని వేదికలను పట్టణంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని ఆటలకు నెలవుగా సిద్దిపేట మారిందని చెప్పారు. పాఠశాలల స్థాయికే పరిమితమైన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు పంపేల సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో 16 రకాల క్రీడలకు సంబంధించిన మైదానాలు, కోర్టులు, సౌకర్యాలను ఏర్పాటు చేశామని, దీంతో అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు అతిథ్యం ఇచ్చామన్నారు. స్విమ్మింగ్ ఫుల్ జాతీయ స్థాయిలో పోటీలకు, బ్యాడ్మింటన్, వాలిబాల్ రాష్ట్ర జాతీయ స్థాయి సెలెక్షన్స్, ఫుట్‌బాల్ సెలెక్షన్స్, రంగనాయక సాగర్ వద్ద జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు సిద్దిపేట వేదికయిందని చెప్పారు. సిద్దిపేట స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను మరో రూ.11 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నామని, క్రికెట్ స్టేడియానికి రూ.4 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, హాకీ, కరాటే, రన్నింగ్, హ్యాండ్ బాల్, షాట్‌పుట్, స్కెటింగ్, అ÷-లథెటిక్స్ తోపాటు ఇటీవలే నూతన వాలీబాల్ అకాడమీ ఏర్పాటైందని చెప్పారు.

## హైదరాబాద్ చేరుకున్న అమిత్ షా

### ఎయిర్‌పోర్టులో బిజెపి నేతల ఘన స్వాగతం

హైదరాబాద్,డిసెంబర్28 బీజేపీ అగ్రనేత,కేంద్ర హోంమంత్రి అమిత్ షా నగరానికి చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అమిత్ షాకు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల, తరుణ్ చుగ్ పొంగులేటి తదితరులు స్వాగతం పలికారు. ఎయిర్పోర్ట్ నుంచి నోవాటెల్ హోటల్‌కు కేంద్ర హోంమంత్రి బయలుదేరి వెళ్లారు. నోవాటెల్ హోటల్లో బీజేపీ ముఖ్య నేతలతో షా సమావేశం కానున్నారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులపై రాష్ట్ర నేతలతో అమిత్ షా చర్చించనున్నారు. నేరుగా ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్ళాఉ.అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు. 3:50 గంటలకు కొంగరకలాన్‌లోని శ్లోక కన్వెన్షన్‌కు కేంద్రహోంమంత్రి చేరుకుంటారు. గంటన్నర పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. పార్లమెంట్ ఎన్నికలపై రాష్ట్రనేతలకు బీజేపీ అగ్రినేత దిశానిర్దేశం చేయనున్నారు. సాయంత్రం కొంగరకాలన్ నుంచి శంషాబాద్ నోవాటెల్ హోటల్‌కు చేరుకుంటారు. సాయంత్రం నోవాటెల్‌లో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశంకానున్నారు. అసెంబ్లీలో బీజేపీ శాసనసభపక్ష నేతను అమిత్ షా ఎంపిక చేయనున్నారు. సాయంత్రం ఢిల్లీకి తిరుగు ప్రయాణంకానున్నారు.



# క్యాన్సర్ తో తుదిశ్వాస విడిచిన 'మదర్ ఇండియా' నటుడు



'మదర్ ఇండియా' నటుడు సాజిద్ ఖాన్ క్యాన్సర్‌తో పోరాడుతూ మరణించారు. అతను 'ది సింగింగ్ ఫిలిపినా', 'మాయ'తో సహా అంతర్జాతీయ ప్రాజెక్టులలో కూడా పనిచేశాడు. 'మదర్ ఇండియా'లో యువ సునీల్ దత్ పాత్రను పోషించి పాపులర్ అయిన ప్రముఖ నటుడు సాజిద్ ఖాన్ డిసెంబర్ 22న కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన తన 70వ దశకం ప్రారంభంలో ఉన్నాడు. కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన శుక్రవారం తుదిశ్వాస విడిచారు' అని ఆయన కుమారుడు సమీర్ తెలిపారు. సాజిద్ అలీని పితాంబర్ రానా, సునీతా పితాంబర్ దత్తత తీసుకున్నారని, చిత్రనిర్మాత మెహబూబ్ ఖాన్ పోషించారని సమీర్ వెల్లడించాడు. అతని తండ్రి తన రెండవ భార్యతో కేరళకు వెళ్లాడు. అలీ కొంతకాలం సినిమాల్లో యాక్టివ్‌గా లేడని, దాతృత్వం పాటించేవాడని సమీర్ తెలిపారు. అయితే, అతను కేరళను సందర్శించి, తిరిగి వివాహం చేసుకుని, స్థిరపడ్డాడు. సాజిద్ ఖాన్ అంత్యక్రియలు కేరళలోని అలప్పుజా జిల్లాలోని కాయంకుళం టౌన్ జుమా మసీదులో జరిగాయి. సాజిద్ ఖాన్ వృత్తిపరమైన జీవితం వృత్తిపరంగా, సాజిద్ ఖాన్ మెహబూబ్ ఖాన్ 'సన్ ఆఫ్ ఇండియా'లో కనిపించాడు. ఆ తర్వాత నటించిన 'మదర్ ఇండియా' మంచి విజయం సాధించింది. ఈ చిత్రం అకాడమీ అవార్డులలో నామినేషన్ పొందింది. ఆ తర్వాత సాజిద్ ఖాన్ అమెరికన్ టీవీ షో 'ది బిగ్ వ్యాలీ' ఎపిసోడ్‌లో నటించాడు. 'ఇట్స్ హ్యాపెనింగ్' అనే సంగీత కార్యక్రమంలో అతిథి పాత్రలో కూడా కనిపించాడు. అతను 'ది సింగింగ్ ఫిలిపినా', 'ది ప్రిన్స్', 'మై ఫన్నీ గర్ల్', 'ఐ' వంటి చిత్రాలతో ఫిలిప్పీన్స్‌లో ప్రాముఖ్యతను సంతరించుకున్నాడు. అతను 'మర్చంట్-ఐవరీ ప్రొడక్షన్ హీట్ అండ్ డస్ట్'లో డకాయిట్ చీఫ్‌గా నటించాడు.

## మానసిక రుగ్మతలు సంతానం లేనికి కారణమే

**అధ్యాయనంలో వెల్లడించిన యూనివర్సిటీ ఆక్స్ఫర్డ్ శాస్త్రవేత్తలు**



దిల్లీ: జీవితం ప్రారంభదశలో వచ్చే వ్యాధులు, ముఖ్యంగా మానసిక రుగ్మతలకు.. సంతానలేమికి మధ్య కీలక సంబంధం ఉందని తాజా పరిశోధన వెల్లడించింది. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్ఫర్డ్ శాస్త్రవేత్తలు ఈ అధ్యయనం చేశారు. వీరు మొత్తం 414 జీవిత ప్రారంభ దశ వ్యాధులను పరిశీలించారు. ఇందులో 74 వ్యాధులకు, జీవితాంతం పిల్లలు లేకుండా ఉండటానికి మధ్య సంబంధం ఉందని తేల్చారు. ఈ 74లో సగం వ్యాధులు మానసిక ప్రవర్తనకు సంబంధించినవి కావడం గమనార్హం.

ఇందులో కొన్ని లింగ నిర్దిష్టంగా కూడా ఉన్నాయి. ఉదాహరణకు పురుషుల్లో స్కిజోఫ్రెనియా, తీవ్రమైన మద్యం మత్తుకు సంతానలేమితో సంబంధాలు ఉన్నాయి. మహిళల్లోనైతే మధుమేహం, పుట్టుకతో వచ్చే వైకల్యాలు ప్రభావం చూపుతున్నాయి. "ప్రపంచవ్యాప్తంగా సంతానం లేనివారు పెరగడానికి వివిధ కారణాలు ఉన్నాయి. సంతానాన్ని వాయిదా వేయాలనుకోవడం కూడా ఒక ప్రధానకారణం. సంతానలేమిని పెంచే అంశాల్లో ఇదే అతి ప్రమాదకరమైంది" అని పరిశోధన ప్రదాన రచయిత ఆగ్జింగ్ లెయు తెలిపారు. ఈ అధ్యయనాన్ని 'నేచర్ హ్యూమన్ బిహేవియర్ జర్నల్ ప్రచురించింది.

# ఆరోగ్యమిత్రలకూ తప్పని సమస్యలు

**- ఉద్యోగ భద్రత లేదంటూ ఆవేదన**




నెల్లూరు,(ఆరోగ్యజ్యోతి): ఉద్యోగ భద్రత లేదంటూ ఆవేదన ఆరోగ్యమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామంటూ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాకా ఏదో మొక్కుబడిగా వేతనాలు పెంచి చేతులు దులుపుకున్నారు. పైగా జీతాలు గీతదాటాయంటూ సంక్షేమ పథకాలకు కోత పెట్టారు. బండెడు చాకిరీ చేయిస్తున్నారు. మాట తప్పిన మడమ తిప్పిన జగనన్న పుణ్యమా అని క్రమబద్ధీకరణ కాక.. వేతనాలు సరిపోక.. అటు సంక్షేమ పథకాలూ అందక కష్టాలతో అల్లాడిపోతున్నారు ఆరోగ్యమిత్రలు. జనవరి 21, 2016న నెల్లూరులో ప్రతిపక్షంలో ఉండగా తనను కలిసిన ఆరోగ్యమిత్రలకు ఉద్యోగాల క్రమబద్ధీకరణపై జగన్ హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచి వైకాపా అధికారంలోకి వచ్చింది. ఇంకేముంది 'ఓడ దాటేదాక ఓడ మల్లన్న' ఓడ దాటాక బోడి మల్లన్న' అన్నట్లుగా జగనన్న ఆరోగ్యమిత్రలకు ఇచ్చిన హామీని గాలికొదిలేశారు. పదవీకాలం ముగిసి మళ్లీ ఎన్నికలు జరగబోతున్నాఆరోగ్యమిత్ర ఉద్యోగ భద్రతపై నోరు మెదపడం లేదు. మాటలకు చేతలకు పొంతనలేని జగనన్న పుణ్యమా అని..... అరకొర వేతనాలతోనే వారు కాలం వెళ్లదీస్తున్నారు. ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ... అధికారులకు పదేపదే విజ్ఞాపనపత్రాలు అందచేస్తున్నారు. సీఎంను కలుసుకునేందుకూ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ అనుబంధ ఆసుపత్రుల్లో ఆరోగ్యమిత్రలు పనిచేస్తున్నారు. డిగ్రీ అర్హతతో ఆహ్వానించిన దరఖాస్తుల మేరకు జిల్లాల్లో రాత పరీక్ష రాసి జిల్లా కమిటీల ద్వారా ఉద్యోగాలు చేస్తున్నారు. అనుబంధ ఆసుపత్రుల యాజమాన్యాలు, రోగులు, ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయం మధ్య అనుసంధానంగా పనిచేసే వీరికి మాత్రం ఉద్యోగ భద్రతలేదు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2వేల 500 మంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం నెలకు వచ్చే 15వేల చాలీచాలని జీతంతోనే జీవనాన్ని నెట్టుకొస్తున్నారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకుంటున్నారు. ఆరోగ్య మిత్రలను ఆన్‌లైన్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపుతున్నారు. దీనివల్ల వీరికి అమ్మఒడి కింద ఆర్థిక సాయం, పెన్షన్, ఆరోగ్యశ్రీ వంటి ఉచితంగా చికిత్స పొందే అవకాశాన్ని కోల్పోయారు. తెల్లరేషన్‌కార్డును కూడా వీరికి జారీ చేయడంలేదు. ఇతర ఉద్యోగాల భర్తీలో ఆరోగ్యమిత్రలుగా పనిచేసే వారికి ప్రాధాన్యం కూడా ఇవ్వడంలేదు. కొవిడ్ బాధితులకు వీరు కీలక సేవలు అందించారు.

మరోవంక...ఆరోగ్యమిత్ర అనే ఉద్యోగం ప్రభుత్వం గుర్తించిన ఉద్యోగ కేటగిరిల జాబితాలో లేనేలేదు. దీనివల్ల వీరికి అసలు ఉద్యోగ భద్రత లేకుండా పోతోంది. డిగ్రీ అర్హత కలిగినప్పటికీ పొరుగుసేవల కింద పనిచేస్తున్నారు...ఆరోగ్యమిత్రల్లో కొందరు కొద్దికాలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ పనిచేశారు. అయితే.. అక్కడ వీరి సేవలు అవసరంలేదన్న కారణంతో అక్కడి నుంచి తప్పించారు. ఈ క్రమంలో కొందరిని దూర ప్రాంతాల్లోని ఇతర ఆసుపత్రులకు బదిలీచేశారు. దీనివల్ల ఇళ్ల నుంచి రాకపోకలు సాగించేందుకు కొందరు నెలకు రవాణా ఖర్చుల కింద 2వేల నుంచి 3వేల వరకు ఖర్చు పెడుతున్నారు. నెలకు వచ్చే 15వేల్లో రవాణా ఖర్చులుపోను మిగిలిన 12వేలతో కుటుంబాలను ఎలా నడపగలగమని ఆరోగ్యమిత్రలు ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్యమిత్ర హోదాకు తగ్గ కేటగిరి సృష్టించాలని, హామీ ఇచ్చిన ప్రకారం..ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆరోగ్యమిత్రలు సీఎం జగన్‌ను అభ్యర్థిస్తున్నారు

# హై అలర్ట్.. పెరుగుతున్న కరోనా వ్యాప్తి..

**- యాక్టివ్ కేసులెన్నంటే?**



ఢిల్లీ,(ఆరోగ్యజ్యోతి): దేశంలో గడిచిన 24 గంటల్లో కరోనా క్రియాశీలకేసుల సంఖ్య పెరిగింది. కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కేసుల సంఖ్య పెరగడానికి కారణమని వైద్యులు చెబుతున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ఇవాళ ఉదయం 8 గంటలవరకు .. గడిచిన 24 గంటల్లో 702 కొత్త కేసులు నమోదయ్యాయి.ప్రస్తుతం మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4,097గా ఉంది. కొత్తగా ఆరు మరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో ఇద్దరు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీల్లో ఒక్కొక్కరు చొప్పున కరోనాతో మృతి చెందారు. 2020లో మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి దేశవ్యాప్తంగా 4.5 కోట్ల మందికి పైగా ప్రజలు కరోన బారిన పడ్డారు. అప్పటి నుంచి నాలుగేళ్లలో సుమారు 5.3 లక్షల మంది మరణించారు.

# మళ్లీ కోవిడ్ భయం..

**అప్రమత్తత అవసరం**



ప్రస్తుతం చలి తీవ్రత బాగా ఉంది. దీనికి తోడు కోవిడ్ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. గత కాలంలో కోవిడ్ మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పింది. ఆ చేదు జ్ఞాపకాలను విస్మరించకుండా ప్రబలుతున్న వైరస్‌ని సమర్థవంతంగా తిప్పికొట్టాలి. వరుసగా పండుగల హడావిడి ఉంది. బస్‌స్టేషను, రైల్వే స్టేషన్లతో పాటు నూతన సంవత్సర వేడుకలతో ఎక్కడికక్కడ జనసందోహాలు కనిపిస్తాయి. వైరస్ భయం వెంటాడుతున్న వేళ అజాగ్రత్త కూడదు.కోవిడ్ కొత్త రూపాంతరం, జెఎన్-1 అంత ప్రమాదకారి కాకపోయినా తగు జాగ్రత్తలు తీసుకోవడం మర్చిపోవద్దు. అసలే చలికాలం. ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువ. పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా జలుబు, దగ్గు, ఆయాసం, జ్వరం బారిన పడుతున్న వారు ఈమధ్య కాలంలో బాగా పెరుగుతున్నారు. ఆందోళన చెందకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.ఇప్పుడు అందరూ కోవిడ్ మార్గదర్శకాలలో ముఖ్యమైన మాస్క్ వినియోగం తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా బయటికి వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరూ ధరించాలి. గుమిగూడిన జనంలోకి వెళ్లకుండా ఉంటే మంచిది. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే మాస్క్ వేసుకోవాలి. ఈ మాస్క్, కోవిడ్ వైరస్ నుండే కాక, ఇతర వ్యాధులను వ్యాపింపజేసే అనేక సూక్ష్మజీవుల నుంచి కూడా మనల్ని కాపాడుతుంది.అపరిశుభ్రత కూడా వైరస్ వ్యాప్తికి ప్రధాన కారణం. శ్వాసకోశ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు అపరిశుభ్రత వల్లే ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. మురికి చేతులతో నోరు, ముక్కును తాకడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందుతాయి. అందువల్ల వీలైనంత వరకు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే బయటి నుంచి వచ్చిన తర్వాత సబ్బు నీళ్లతో చేతులను బాగా కడగాలి. శానిటైజర్‌ని ఉపయోగించడం శ్రేయస్కరం.బలహీనమైన రోగనిరోధక శక్తి వల్ల సాధారణ జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు తరచూ దాడి చేస్తాయి. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు, తృణధాన్యాలు మొదలైనవి చేర్చుకోవాలి. రోజువారీ ఆహారంలో ఇవి భాగం చేసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందుతాయి.శరీరానికి తగినంత నీరు కావాలి. ఈ కాలంలో దాహంగా లేదని నీరు తాగకుండా ఉంటారు. శరీరం డీహైడ్రేట్ కావడం వల్ల శ్లేష్మ పొర మందంగా మారుతుంది. ఇది గాలి మార్గాన్ని ఇరుకైనదిగా చేస్తుంది. దీని వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి తగిన మోతాదులో నీరు తాగాలి.వ్యాయామం చేయడం వల్ల ఊపిరితిత్తులు బలపడతాయి. కాబట్టి రోజూ కొంత సమయం పాటు వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి.

# డిఎంఈ, ఏ డి ఎం ఈ లను సన్మానించిన తెలంగాణ గవర్నమెంట్ గజిటెడ్ టీచింగ్ నర్సింగ్ యూనియన్ సభ్యులు

హైదరాబాద్ (ఆరోగ్యజ్యోతి): ఇటీవల తెలంగాణ డి ఎం ఈ గా నియమితులైన డాక్టర్ త్రివేణి, ఏడిఎంఈ అకాడమిక్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ నుతెలంగాణ గవర్నమెంట్ గజిటెడ్ టీచింగ్ నర్సింగ్ యూనియన్ మెంబర్లు మర్యాదపూర్వకంగా కలిసి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. సమస్యలు తలెత్తకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. అందరి సహాయ సహకారాల వల్ల నర్సింగ్ విద్యను మరింత అభివృద్ధి చేద్దామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ గవర్నమెంట్ గజిటెడ్ టీచింగ్ నర్సింగ్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ నర్సింగ్ డైరెక్టర్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వారు డిఎంఏ దృష్టికి తీసుకువెళ్లారు. నర్సింగ్ డైరెక్టర్



ఏర్పడుతోపాటు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. నర్సింగ్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు అంతేకాకుండా ఖాళీగా ఉన్న నర్సింగ్ కళాశాలలో పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు ఫ్యాకల్టీ లేకపోవడంతో అనేక రకాల ఇబ్బందులు



ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.సన్మాన కార్యక్రమం లోహంసిలి ప్రొఫెసర్, ప్రెసిడెంట్ పద్మజయని అసిస్టెంట్,ప్రొఫెసర్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, ఇందిరాజన్సీ అసిస్టెంట్ ప్రొఫెసర్, శకుంతల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్. జూలియట్ అసిస్ట్ ప్రొఫెసర్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎప్పటికీ మీ సీతక్కనే....?




ఆదిలాబాద్,డిసెంబర్2: నన్ను మేడం అని పిలవొద్దు. సీతక్క అని పిలవండి. మేడం... మేడం అంటే దూరం అయిపోతము. అదే గుర్తు పెట్టుకోండి. సీతక్క అంటేనే మీ అక్క, మీ చెల్లిలాగా కలిసి పోతాం. పదవులు శాశ్వతం కాదు.. విలువలు, మంచి పనులే శాశ్వతం. కాంగ్రెస్ పాలన అంటే గడీల పాలన కాదు, గల్లీ బిడ్డల పాలన. ప్రజలకు ఏ అవసరం ఉన్నా మాతో స్వేచ్ఛగా చెప్పుకోవచ్చని అంటూ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం జామినిలో ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి సీతక్క ఆదివాసీలతో కలిసి సందడి చేశారు. ప్రజాపాలన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా జైనథ్ మండలం ఆదివాసీ గ్రామం జామినిలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అడవుల జిల్లా ఆదిలాబాద్‌కు ఇన్‌చార్జ్ మంత్రిగా సీఎం తనకు బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తనను మేడమ్ అని సంబోధిస్తున్న అక్కడి కిందిస్థాయి ఉద్యోగులతో .. తానెప్పటికీ సీతక్కనేనని, తనను సీతక్క అనే పిలవాలంటూ సూచించారు. ఆదిలాబాద్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం హక్కున చేర్చుకుంటుందని.. జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా జామినికి రావడం.. కొమురంభీం గడ్డపై నుండి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించడం ఆదివాసీ బిడ్డగా తనకు మరింత తృప్తినిచ్చిందని తెలిపారు. ప్రజాపాలన లో ఆరు గ్యారంటీలు దరఖాస్తు పక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు , సిబ్బందితో పాటు పార్టీ కార్యకర్తలు కూడా అన్ని విదాలుగా సాయం చేస్తారని తెలిపారు. ఆదివాసీ గూడాల్లో నిరక్షరాస్యులకు స్థానిక యువత సాయం చేయాలని.. దరఖాస్తులు నింపే విషయంలో స్థానిక యువత అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గతం ప్రభుత్వంలో లాగా జిరాక్స్ సెంటర్ల వద్ద మీసేవల వద్ద లైన్లు కట్టి దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని.. ప్రజల వద్దకే అధికారులు , సిబ్బంది వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామని.. కొత్త రేషన్ కార్డ్ల పక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంద న్నారు.

# గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

జెండాను ఆవిష్కరించిన మహేశ్ కుమార్ గౌడ్

కార్యకర్తల కృషి ఫలితంగానే అధికారం



హైదరాబాద్,డిసెంబ్28( కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతంగా చేపట్టాలని, ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలని మహేష్ కుమార్ వినతి చేశారు.

భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్యం÷-ర తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్యం÷-ర తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం,

మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు.. పార్టీలోని నాయకులు కారణమన్నారు. సోనియమ్మ, పీవీ, మన్మోహన్,

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారు. దేశానికి స్వాతంత్యం÷-ర తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు.

# తమిళ సినీరంగంలో విషాదం

నటుడు విజయకాంత్ మరణం

సంతాపం ప్రకటించిన మోదీ, కమల్, ఎన్టీఆర్

చెన్నై,డిసెంబ్28 తమిళ నటుడు, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయకాంత్ కన్నుమూశారు. శ్వాస సంబంధిత సమస్యతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. పరీక్షల్లో ఆయనకు కొవిడ్ నిర్ధారణ అయింది. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పరిస్థితి విషమించడంతో విజయకాంత్ తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు తమిళనాడు ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రకటించారు. 71 ఏండ్ల విజయకాంత్ ఏడాది కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 18న జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. చికిత్స అనంతరం కోలుకుని డిసెంబర్ 11న ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పుడే ఆయన మరణించారనే వార్తలు నెట్టింట షికారు చేశాయి. అయితే ఆ వదంతులను ఆయన సతీమణి ప్రేమలత కొట్టిపారేశారు. అయితే రెండు వారాలు గడువకముందే ఆయన కొవిడ్ బారినపడటం, మరోసారి శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన విజయకాంత్.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లో సైతం అడుగుపెట్టారు. 2005లో డీఎండీకే పార్టీని స్థాపించారు. విజయకాంత్ మృతి పట్ల తమిళనాడు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. విజయకాంత్ తమిళ సినిమా లెజెండ్. ఆయన నటన లక్షల మంది హృదయాలను తాకింది. రాజకీయ నాయకుడిగా తమిళనాడు రాజకీయాల్లో శాశ్వత ప్రభావాన్ని చూపించారు విజయకాంత్. ప్రజా సేవలో ఉంటూ, వారి సమస్యలపై చాలా ఏళ్లుగా పోరాడారు.
తమిళనాడు రాజకీయాల్లో ఆయన లేనిలోటు తీరనిదని ప్రధాని మోడీ అన్నారు.నా సోదరుడు విజయకాంత్ మరణవార్త తీవ్ర విషాదాన్ని నింపిందని కమల్ హాసన్ అన్నారు. తమిళనాడు రాజకీయాల్లో ఆయనది ప్రత్యేకమైన స్థానం. సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన విప్లవ కళాకారుడు ఆయన. తమిళ సినీ, రాజకీయ రంగాల్లో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. విజయకాంత్‌గారి మరణ వార్త చాలా బాధాకరం అని సినిమా, రాజకీమ రంగాల్లో ఆయనొక పవర్‌హౌస్ అంటూ ఎన్టీఆర్ పేర్కొన్నారు. ఒక మంచి నటుడితో పాటు మనసున్న రాజకీయనాయకుడిని సినీ పరిశ్రమ కోల్పోయింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్). శ్రీపాద భవన్ ఐ ఎన్ టి యు సి ఆఫీస్ నందు కాంగ్రెస్ పార్టీ సంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాట%శీ% సత్యం గారి ఆధ్వర్యంలో భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగినదిలి ఈ కార్యక్రమంలో రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్రాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నీరజ తులసిరామ్, ఐ ఎన్ టి యు సి ఆర్జీ3 ఫిట్ సెక్రటరీ ఉయ్యాల కుమార్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్, ఐ ఎన్ టి యు సి నాయకులు క్రాంతి, సమ్మయ్య, ఆటో యూనియన్ నాయకులు ఎండి ఆసిన్, యువజన నాయకుడు ప్రవీణ్, యూత్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...... రామగిరి మండల సోషల్ మీడియా సిద్ధం మురళీకృష్ణ

# పేదలకు ఇంటి స్థలాలు ఇస్తే తట్టుకోలేని టిడిపి నాయకులు.. సంక్షేమ పథకాలు ఇస్తారా?

- ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 28. జనవాహిణి న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లలిత నగర్ లో కౌన్సిలర్ మురళి వార్డు ఇంచార్జ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పర్యటించారు. ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆప్యాయత దక్కుతోంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలు తెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మా సంక్షేమం కోసం పాటుపడుతున్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మీకు మా ఆశీస్సులు ఉంటాయని దీవిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలుగుదేశం నాయకులు పేద ప్రజలకు ఇస్తున్న ఇళ్ల స్థలాలపై కోర్టులకు కెళ్ళి అడ్డుపడుతూ, ఇప్పుడు ఎలక్షన్ రావడంతో మేము కూడా సంక్షేమ పథకాలు ఇస్తామంటూ అబద్ధపు హామీలను ఇస్తున్నారని తెలుగుదేశం నాయకులు చేసిన పాపాలను ప్రజలు గుర్తుపెట్టుకున్నారని వచ్చే ఎన్నికలలో మరోసారి మీ పతనం తప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,రఘురాం రెడ్డి,రమణారెడ్డి,గోవింద్ రెడ్డి,అజయ్, సాయి,డిష్ రమణ,పార్థుడు, జలీల్,మధు, శంకర్,శీను, ఒవెన్యూ అధికారులు సచివాలయం సిబ్బంది మున్సిపల్ అధికారులు వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న అమిత్ షా

ఎయిర్‌పోర్టులో బిజెపి నేతల ఘన స్వాగతం

హైదరాబాద్,డిసెంబర్28: బీజేపీ అగ్రనేత,కేంద్ర హోంమంత్రి అమిత్ షా నగరానికి చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అమిత్ షాకు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల, తరుణ్ చుగ్ పొంగులేటి తదితరులు స్వాగతం పలికారు. ఎయిర్పోర్ట్ నుంచి నోవాటెల్ హోటల్‌కు కేంద్ర హోంమంత్రి బయలుదేరి వెళ్లారు. నోవాటెల్ హోటల్లో బీజేపీ ముఖ్య నేతలతో షా సమావేశం కానున్నారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులపై రాష్ట్ర నేతలతో అమిత్ షా చర్చించనున్నారు.

# శ్రీ రామ జన్మ భూమి అయోధ్య లో జరిగే విగ్రహా ప్రతిష్టనకు అక్షింతలు పంపిణీ చేసిన యువకులు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి డిసెంబర్ 28: బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామం నుండి నరేందర్ ముదిరాజ్ మరియు యువకులు కలిసి శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర శ్రీ రాంలాల నుండి పూజ కార్యక్రమంలోభాగంగా అక్షింతలు తీసుకురావడం జరిగింది ఇట్టి అక్షింతలను అయోధ్య లో జరిగే శ్రీ రామ విగ్రహ ప్రతిష్ట నాకు గాను ప్రజలందరికీ పంచి వాట్టిని అయోధ్యకు పంపిస్తామని అందులో ప్రజలందరినీ పాలు బాగస్తులను చేయాలని,శ్రీరాముని ఆశీర్వాదాలు ప్రజలందరూ పొందాలంటే ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ కలసి పాల్గొని విజయవంతం చేయాలని నరేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తలారి బసంత్, మైపాల్,చిన్న వీరయ్య, మంగలి సాయిలు,నాయి కోటి వెంకటయ్య, దీపక్, భాను తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ విద్యార్థుల గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం



పెద్దపల్లి: రామగిరి (జనవాహిని స్టాఫ్ రమేష్). కొండ లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ ఉద్యాన విశ్వవిద్యాలయం , రామగిరికిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో అధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ వ్యవసాయం చదువుతున ఏడుగురు %ణజ% విద్యార్థుల , కల్వచెర్ల గ్రామంలో, గ్రామీణ వ్యవసాయ పని అనుభవం కార్యక్రమం లో బాగంగా ఈ రోజు రైతులకు సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు మరియు ఎలాంటి పథతులు పాటించాలి అని వివరించారు . అంధులో భగంగా రైతులకు బోర్డోక్స్ మిశ్రమం , బోర్డాక్స్ పేస్ట్ తయారీ విధానం ని మరియు పంచగవ్య తయారీ విధానం ని మరియు వాటి యొక ఉపయోగాలు ,వాడె పథతిని రైతులకి వివరించరు. వ్యవసాయంలో ఉపయోగపడే స్టిక్కీ ప్యాడ్‌లు, ఫ్రూట్ ఫ్లై ట్రాప్స్, లైట్ ట్రాప్స్ గురించి కూడా అవగాహన కలిపించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంటా.పద్మావెంటరమణ రెడ్డి గారు మరియి తధితరా రైతులు పాల్గొనడం చేసారు .జై జవాన్ జై కిసాన్ ??.

# డాక్టర్ రవి కృష్ణకు జాతీయ ఐఎంఏ ఉత్తమ రాష్ట్ర అధ్యక్ష పురస్కార ప్రదానం.




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 28. జనవాహిణి న్యూస్. జాతీయ ఐఎంఏ "ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ పురస్కారం" ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్, నూతన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్ కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో గురువారం జరిగిన 98వ ఐఎంఏ జాతీయ సదస్సులో ప్రదానం చేశారు.ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఈ సంవత్సరంలో డాక్టర్ జి.రవికృష్ణ రాష్ట్రంలో నూతనంగా వెయ్యి మంది వైద్యులను ఐఎంఏ సభ్యులుగా చేర్చుకోవడం తద్వారా మొత్తం రాష్ట్ర ఐఎంఎ సభ్యుల సంఖ్య ఇరవై వేలకు పైగా పెంచినందుకు, కొత్తగా ఆరు నూతన శాఖలు ప్రారంభించడం,పలు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహించినందుకు, ఐఎంఏ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, వివిధ వైద్య సేవా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు విస్తృతంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దానికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎంఏ నాయకులు, సభ్యులు, నంద్యాల ఐఎంఏ సభ్యులు హర్షం ప్రకటించారు.

# స్పెషల్ పార్టీ పోలీసుల రహస్య విచారణ

మహానంది. డిసెంబర్ 28. జనవాహిణి న్యూస్.
స్పెషల్ పార్టీ పోలీసులు మహానంది మండలంలోని ఇప్పటికే కొన్ని గ్రామాల్లో రహస్య విచారణ చేపట్టినట్లు విశ్వాసనీయ సమాచారం. త్వరలో జరగబోయే అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఉన్నత అధికార ఆదేశాల మేరకు రహస్యంగా గ్రామాల్లోని పరిస్థితులను నిషితంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయన్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కొన్ని కారణాలవల్ల ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా గ్రామాల్లోని పలువురి అనుమానాస్పద వ్యక్తులు వివాదాలను, ప్రోత్సహించే వ్యక్తులు వారి దినచర్యలు గ్రామంలో నెలకొన్న ప్రస్తుత భిన్న, విభిన్న పరిస్థితులపై ఒక నివేదికను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు సమాచారం లేదా నివేదిక రూపంలో అందజేయనున్నట్లు తెలుస్తుంది.. దీంతో గ్రామాల్లో ఎలాంటి పరిస్థితులు ఏర్పడిన ఎదుర్కొనేందుకు ముందు జాగ్రత్త చర్యగా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది.

# ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న దాస్య నాయక్ తండవాసులు




పరిగి నియోజకవర్గం డిసెంబర్ 28ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పట్టినటువంటి దరఖాస్తులను కులకచర్ల మండలంలో మొదటగా దాస్య నాయక్ తండ గ్రామపంచాయతీలో ప్రారంభించడం జరిగింది. ఇక ఆర్గ్గారింట్లకు సంబంధించిన విషయం పైన గ్రామసభ ఏర్పాటు చేసి ముందుగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆర్గ్గారంట్లకు సంబంధించిన సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించడం జరిగింది ఆరుగారింట్లో దరఖాస్తులను గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ అదే విధంగా గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు అదేవిధంగా ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా ఏర్పాటుచేసిన ఎంపీడీవో

అదేవిధంగా వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులను నియమించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ ఆరు గారింట్లో సంబంధించిన దరఖాస్తులను ప్రజలందరి దగ్గర తీసుకువెళ్లి అన్ని వివరాలు తెలియపరచి అందరికి అందే విధంగా ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా గౌరవ ప్రజాప్రతినిధులు అందరూ మాట్లాడి వివరణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు మరియు గ్రామ వివిధ శాఖల పనిచేస్తున్న అధికారులు పాల్గొనడం జరిగింది.

# పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరుతూ యూటీఎఫ్ అధ్వర్యంలో ధర్నా



పిఠాపురం, డిసెంబర్ 28 : యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని పిఠాపురం తాలూకా కేంద్రంలో యూటీఎఫ్ అధ్వర్యంలో జిల్లా కోశాధికారి పి.వి.ఎన్.గనేశ్వరరావు అధ్యక్షతన 6 గంటల ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి యూటీఎఫ్ కాకినాడ జిల్లా ప్రధానకార్యదర్శి టి.రవి చక్రవర్తి ప్రసంగిస్తూ ఈ ప్రభుత్వము ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించలేని పరిస్థితికి దిగజారిపోయింది అని, 17వ తేదీకి కూడా జీతం వస్తుందో లేదో అనే పరిస్థితిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు లోన్ లు పెనాల్టీలు కడుతూ బాధ పడుతున్నారని తెలిపారు.

పిఆర్సి, డిఏ అరియర్లు 12000 కోట్లు, పిఎఫ్, ఏపిజిఎల్ఐ బకాయిలు 1500 కోట్లు, సరెండర్ లీవ్ బకాయిలు 4500 కోట్లు మొత్తంగా 18000 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగి వచ్చి బకాయిలు చెల్లించాలని, లేకపోతే దశలవారీగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో జనవరి నెలలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ ధర్నాలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు సీ.హెచ్.సూరిబాబు, షేక్.రహమాన్, టీ.సీతారామయ్య తదితులున్నారు.

# మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్ వద్ద



139వ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరణ. వాజేడు మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్ వద్ద 139 వ, అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యక రర్తలకు, అభిమానులకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ. నేటి నుండి కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రజా పాలనలో భాగంగా మండలంలోని పలు గ్రామపంచాయతీల లో.మన కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , తమ తమ గ్రామ పంచాయతీలలో ప్రజలు దరఖాస్తులు చేసుకోవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు. వాసు బాబు. కాకర్లపూడి. విక్రాంతు. జగన్ బాబు. ఖాజావలి. మల్లె దుర్గారావు. షబ్బీర్ భాష. తల్లడి. ఆదినారాయణ. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# బండలాగుడు పోటీలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం



మల్దకల్ మండలం,డిసెంబర్ 28, : శ్రీశ్రీ స్వయ ంభూ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎవ్వరైనా కానీ బండలాగుడు పోటీలు నిర్వహిం చడం చట్టరీత్య నేరమని విలేకరుల సమావేశంలో ఏఎస్పీ రవి తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఎవ్వరైనా కానీ బండలా గుడు పోటీలు నిర్వహిస్తే,నిర్వాహకులపైన,ఎద్దుల యజమానుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ ఎద్దులను కూడా షీజ్ చేస్తామని అన్నారు.నిర్వాహకులకు బండలాగుడు పోటీలు నిర్వహించుకోవడానికి ఎలాంటి అనుమతులు కూడా ఇవ్వలేదని అన్నారు.శాంతి భద్రతల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో భక్తులకు విఘాతం కలుగకుండా చర్యలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్,మల్దకల్ ఎస్సై కళ్యాణ్ రావు పాల్గొన్నారు.

# యువతలో శాస్త్రీయపరమైన దృక్పథం ఏర్పడితేనే రేపటి తరం అద్భుతంగా ఉంటుంది

**హైదరాబాద్,డిసెంబర్28**

మన భారత దేశం లో అత్యధిక జనాభా యువత ఉన్నారని యువతలో శాస్త్రీయపరమైన దృక్పథం ఏర్పడితేనే రేపటి తరం అద్భుతంగా ఉంటుందని ప్రముఖ వ్యక్తిత్వం వికాస నిపుణులు మరియు ఐఏయూవైఎస్ఏ వ్యవస్థాపకులు మాస్టర్ ఎస్.పి. మ్యాస్ట్రో వారు చూపిన మార్గం అందరికి ఉపయోగకరమని ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల ఋషి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల టౌన్ లో పెద్ద ఎత్తున బతుకమ్మ ఘాట్ నుంచి కొత్త






బస్టాండ్ సమీపం వరకు యువకులు పాల్గొని రేపటి తరం అభివృద్ధి శాస్త్రీయ పరమైన యువత కు సొంతం అని నినాదాలు చేస్తూ, భారతీయులుగా అందరం ఒక్కటిగా ఉండాలి అంటూ... అలాగే విశ్వ శ్రేయస్సు కోసం కృషి చేయాల్సిన బాధ్యత అందరిది అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఏయూవైఎస్ఏ కోర్ టీం సభ్యులు, ఐఏయూవైఎస్ఏ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి విజయం త్రిమూర్తులకు ఘన సన్మానం

## ఘనంగా సన్మానించిన ఐ ఎన్ టి సి కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం డిసెంబర్ 28 సింగరేణి వ్యాప్తంగా డిసెంబర్ 27న జరిగిన యూనియన్ ఎలక్షన్ లో ఐఎన్టీయూసీ గెలుపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు త్రిమూర్తులు ఆళ్ల మురళి తూము చౌదరి నాగేంద్ర త్రివేది ఆధ్వర్యంలో కొత్తగూడెంలో కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా లలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐ ఎన్ టి యు సి. ఈ సందర్భంగా కొత్తగూడెం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి ఐఎన్టీయూసీకి విజయానికి తోడ్పడ్డ త్రిమూర్తులను ఘనంగా సన్మానించిన ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూనియన్ కి తగిన న్యాయం చేస్తారని నమ్మకంతో ఐఎన్టీయూసీ విజయానికి కష్టపడి గెలిపించుకోవడం జరిగిందని దానికి పూర్తిగా కొత్తగూడెంలో ఉన్న త్రిమూర్తులు వారి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి సి గెలవడం చాలా సంతోషంగా ఉందని ఆరు గ్యారంటీలు ఏ విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రకటించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందో అదేవిధంగా యూనియన్ ఎన్నికలలో రెవిన్యూ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీతో సింగరేణి ఇన్చార్జిగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచనలతో వారు నాలుగు రోజులు కొత్తగూడెంలో ఉంటూ సలహాలు సూచనలు చేస్తూ కొత్తగూడెంలో కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్టిఈసి విజయకేతనం ఎగరవేయడం జరిగిందని కార్మికుల పక్షాన ఏ పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరేలా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ప్రతి సమస్యను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లి నెరవేరుస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టిసి గెలుపులో డాక్టర్ శంకర్ నాయక్ టిపిసిసి నెంబర్ నాగ సీతారాములు చీకటి కార్తిక్ కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ నాయకులకు ఐఎన్టిసి నాయకులకు కార్యకర్తలకు



కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి. ఈ కార్యక్రమంలో రామకృష్ణ హెడ్ ఓర్ మెన్ రుద్రంపూర్ సంపత్ జలీల్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి తిలక్ నగర్ యువ నాయకులు విజయ్ మల్లేష్ బండ శశివర్ధన్ రెడ్డి రంజిత్ సంపత్ సైమన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జీతం ను ఫైనాన్షియల్ ప్లానింగ చేసుకొని సేవింగ్ ఇన్వెస్ట్మెంట్ కుడా చేసుకోవాలి - జిల్లా అదనపు ఎస్పీ



గద్వాల డిసెంబర్ 28 :- పోలీస్ సిబ్బంది విది నిర్వహణ తో పాటు తాము పొందే జీతాలతో కుటుంబ భవిష్యత్, పిల్ల చదువులకు కోరకు కొంత జీతం ను ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకొని సేవింగ్ %ఽ% ఇన్వెస్ట్మెంట్ కుడా చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి పోలీస్ సిబ్బందికి సూచించారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు కార్యాలయ సిబ్బందికి, సాయుధ దళ సిబ్బందికి ఎస్బిఐ చీఫ్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ తో ఫైనాన్షియల్ ప్లానింగ్ మీద సేవింగ్ , ఇన్వెస్ట్మెంట్ గురించి అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు ఎస్బిఐ బ్యాంక్ లో శాలరీ అకౌంట్ ఉండడం ద్వారా పోలీస్ శాలరీ పాక్యేజీ అకౌంట్ ద్వారా పొందే బెనిఫిట్స్ గురించి సిబ్బందికి తెలియజేశారు. వచ్చిన జీతాలలో కొంత అమౌంట్ ను సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్, పబ్లిక్ ప్రోవైడెంట్ ఫండ్స్ లలో ఇన్వెస్ట్మెంట్ చేయటం ద్వారా పొందే ప్రయోజనాల గురించి, పిల్లల చదువులకు, భవిష్యత్ కు ఉపయోగపడే సుకన్య సమృద్ధి యోజన స్కీమ్, స్మార్ట్ స్కాలర్ ఇన్వెస్ట్మెంట్ గురించీ అవగాహనా కల్పించారు. ఈ సంధర్భంగా జిల్లా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది తమ పిల్లల భవిష్యత్ ను, రాబోయే రోజులలో ఖర్చులను దృష్టిలో ఉంచుకుని తమకు వచ్చే జీతాలతో కొంత అమౌంట్ ను ఫైనాన్సియల్ ప్లానింగ్ చేసుకొని ఇన్వెస్ట్మెంట్ చేసుకోవడం ద్వారా తమ కుటుంబాలు భవిష్యత్ లో ఆర్థిక సమస్యల రాకుండా అధిగమించవచ్చు అనీ, అందుకు ఎస్బిఐ వారు పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా మంచి బెనిఫిట్స్ ను అందిస్తున్నారని పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వేంకటేశ్వర్లు,సాయుధ దళ డి. ఎస్పీ ఇమ్మనియోల్ , కార్యాలయ ఏ. ఓ సతీష్ ,ఎస్బిఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ అనిల్ రాజు, బ్రాంచ్ మేనేజర్ ఎండీ . బాబా,సాయుధ దళ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో 46 బాధితులమైన మాకు న్యాయం చేసి మరల రిజల్ట్ కోరిన యువకులు




మహబూబ్ నగర్ : డిసెంబర్ 28 .12 . 2023. పట్టణంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా మొదటిసారిగా ఉమ్మడి జిల్లాకు వచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ జీవో 46 కానిస్టేబుల్ అభ్యర్థులమైన మేము టీపీసీసీ అధికార ప్రతినిధి అఫీషియల్ స్పోక్స్ పర్సన్ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మంత్రి గారిని కలిసి ఈ విధంగా వివరించడం జరిగింది. జీవో 46 కానిస్టేబుల్ బాధితులమైన మేము మారుమూల గ్రామీణ ప్రాంత విద్యార్థులము గత ప్రభుత్వం ఈ జీవో 46 ను స్టేట్ వైడ్ పోస్ట్ అయిన టి ఎస్ ఎస్ పి బెటాలియన్ పోస్ట్ కోడ్ నెంబర్ 24 కు అప్లై చేయడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులమైన మేము చాలా అన్యాయానికి గురయ్యాము. తెలంగాణలోని అభివృద్ధి ప్రాంతమైన ఉమ్మడి హైదరాబాద్ కమీషనరేట్ల పరిధిలోని అభ్యర్థులకు ఎక్కువ పోస్టులు కేటాయించడం వల్ల గ్రామీణ ప్రాంత యువత తీవ్ర అన్యాయానికి గురవుతుంది ఈ జీవో 46 ద్వారా 2011 జనాభా నిష్పత్తి ప్రకారం ఉద్యోగాలను వివిధ జిల్లాలకు పంపిణీ చేశారు. రాజధాని ప్రాంతానికి వివిధ రాష్ట్రాల నుంచి జనాభా ఇక్కడ వలస రావడం చేత ఆ జనాభా కి తగ్గట్టు మన తెలంగాణ ఉద్యోగాలను కట్టబెట్టారుదీనివలన అసలు సిసలైన తెలంగాణ గ్రామీణ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది. వివిధ ఉపాధి అవకాశాలు మరియు అక్షరాస్యత ఎక్కువగా ఉన్న రాజధాని ప్రాంతంలో 52 60 70 మార్కులకు ఉద్యోగాలు ఇచ్చారు తక్కువ అక్షరాస్యత తక్కువ ఉపాధి అవకాశాలు గల గ్రామీణ జిల్లాలైన మిగతా తెలంగాణ జిల్లాలలో 125 పైబడి మార్కులు తెచ్చుకున్న కూడా ఉద్యోగం రాని పరిస్థితి ఈ అన్యాయాన్ని ముందే గ్రహించిన గ్రామీణ ప్రాంత యువకులు హైకోర్టు ద్వారా గత ప్రభుత్వం తెచ్చిన ఈ జీవోను ప్రశ్నించారు ఈ కేసు కోర్టులోనే ఉన్నప్పటికీ గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఫలితాలు ప్రకటించడం వల్ల కోర్టు ధిక్కరణ కూడా గురైంది. మరియు కానిస్టేబుల్ మెయిన్స్ ఎగ్జామ్ లో నాలుగు తప్పు ప్రశ్నలకు మార్కులు కలపాలని కోర్టు చెప్పిన వినకుండా తర్వాత ప్రాసెస్ బోర్డు కంటిన్యూ చేస్తుంది. దీనివల్ల కోర్టు ఆ తర్వాతే ప్రాసెస్ పై స్టే విధించింది. ఈ కేసు తీర్పు వెలువడే ముందే మాకు న్యాయం చేయగలరని కోరడం జరిగింది తీర్పు వెలువడి స్టే ఎత్తివేస్తే తర్వాత విషయం చాలా ఇబ్బందికరంగా మారుతుంది కావున కోర్టు స్టే ఎత్తి వేయకముందే జీవో 46 బాధితులమైన మాకు న్యాయం చేసి మరల రిజల్ట్ ఇవ్వగలరని కోరుచున్నాము.

## సంపాదకీయం

# బిఆర్‌ఎస్ మోసాలను ఎండగట్టాల్సిందే !

తెలంగాణలో ప్రజాపాలన మొదలయ్యింది. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం మొదలయ్యింది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన కార్యాచరణ మొదలయ్యింది. ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతే గాకుండా ప్రభుత్వాన్ని గడీల నుంచి..ప్రజల చెంతకు తీసుకుని వెళతామని చెప్పారు. అయితే అప్పులకుప్పను ఎలా అధిగమిస్తారన్నదే సమస్య. అప్పులు చేసిన వారిని ఊరికే వదిలితే ఎలా అన్నది కూడా ఆలోచించాలి. తెలంగాణను దోచుకున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఊరికే వదిలేస్తే దానికి అర్థం లేదు. ఆర్థికంగా దెబ్బతీసిన తీరు దారుణం కాక మరోటి కాదు. ప్రభుత్వం అంటూ ఒకటి ఉందన్న విషయం ఇప్పుడు ప్రజలకు అర్థం అవుతోంది. గత పదేళ్లుగా అసలు తెలంగాణ వచ్చిందా అన్న అనుమానం బుద్ధి జీవులకే ఉండేది. ఇక్కడో ప్రభుత్వం ఉందా అన్న విషయం కూడా తెలియదు. ఓ నిరంకుశ ప్రభుత్వంలో మగ్గడం వల్ల అసలు తెలంగాణలో ఉన్నామా లేదా అన్న అనుమానాలు ప్రతి ఒక్కరికీ ఉండేవి. నిజానికి తెలవంగాణ వచ్చిందన్న సోయి కూడా లేకుండా పోయింది. ఎందుకు తెలంగాణ తెచ్చుకున్నామా అన్న అనుమానాలు ,భయాలు కలిగాయి. కెసిఆర్ అధికార దర్పం కోసం, ఆయన, ఆయన కుటుంబ విలాసజీవితం కోసం మనమంతా పోరాడామా అన్న భయం కలుగుతోంది. ఈ అనుమానాలను పటాపంచలు చేస్తూ ..రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా అడుగులు వేస్తున్న తీరు అభినందనీయం. ఎందుకుంటే ఇందుకోసం మనం ఓ పదేళ్లు చీకట్లో మగ్గాల్సి వచ్చింది. సిఎం రేవంత్ రెడ్డి ఓ వైపు ప్రజలకు చేరువ అయ్యే ప్రయత్నం లో ఉంటూనే గత ప్రభుత్వం తాలూకు దుర్మార్గాలను వెల్లడిస్తున్న తీరును అంతా అభినందించాల్సిందే. గతంలోనే కెసిఆర్ ప్రభుత్వం కొత్త వాహనాలను ముందే కొనిపెట్టిన తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త కార్లు కొని దాచిపెట్టారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కెసిఆర్ అధికార



దర్పానికి ఇది మచ్చుతునక మాత్రమే. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదా మనుకున్నారని చెప్పారు. కెసిఆర్ సంపద సృష్టి ఈ విధంగా ఉంటుందన్నారు. నిజంగానే ఇంతకాలం గోబెల్స్ ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెడుతూ వచ్చారు. అప్పులకుప్పగా తెలంగాణను అగాథంలోకి నెట్టారు. నిరంతర కరెంట్ పేరుతో ప్రజలను మోసం చేసి కరిమింగిన వెలగపండులా అప్పులను చూపారు. గడీల మధ్య ప్రజలకు దూరంగా జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపాక ..ప్రజాపాలన మొదలయ్యాక మళ్లీ గ్రామాల్లో హడావిడి మొదలయ్యింది. సచివాలయంలో జ్నలిస్టులకు ప్రవేశం కల్పించడం పెద్ద విజయంగానే చూడాలి. దోచుకున్న సొమ్ము మొత్తం ప్రజలకు చేరేలా చేస్తామని ప్రకటించిన మేరకు చర్యలకు ఉపక్రమించాలి. అలాగే తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదని చేసిన ప్రకటన కూడా నిఉద్యోగుల్లో భరోసా నింపేదిగా ఉంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతా యన్న భరోసా కలిగింది.గత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశాక .6.71లక్షల కోట్లు అప్పులు చేసి నిండా ముంచారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నందున...ప్రజలు కూడా ప్రభుత్వాన్ని ముందుకు వెళ్లేందుకు అండగా నిలవాల్సి ఉంది. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజలకోసం వారి వద్దకు వెళ్తున్నది. ఒకప్పుడు సచివాలయం అంటే ఏదో తెలియదు. మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటున్నారు. అన్నింటికి మించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు, ఫలితాల తరువాత ప్రకటించిన మేరకు వివిధ అంశాల మీద శ్వేతపత్రాలను ప్రకటిస్తూ జనాలకు వాస్తవాలను
వెల్లడించడం ద్వారా ప్రజలకు వెల్లడించారు. వీటికి పోటీగా స్వేద పత్రాన్ని విడుదల చేసిన కెటిఆర్ అభాసు పాలయ్యారు. అప్పులు కాదు..ఆస్తులు సృష్టించామని చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఆస్తులు సృష్టిస్తే భూములు ఎందుకు అమ్మారన్నది చెప్పాలి. ఎందుకు వృధా ఖర్చులు చేశారో చెప్పాలి. ప్రతిష్మాత్మక ప్రాజెక్టుగా లోకానికి చూపించిన కాళేశ్వరం పథకానికి రుణ మంజూరు రూ. 97,449 కోట్లు కాగా విడుదల చేసింది రూ. 79,287 కోట్లు, దీని అప్పు ఇంకా రూ. 74,590 కోట్లు వుంది. ఈ రుణాలకు గాను చెల్లిస్తున్న అసలు, వడ్డీలు తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ కారణంగానే ప్రతి నెలా ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకటవ తేదీనే చెల్లించ లేని స్థితి. పిఆర్‌సి, కరువు భత్యం వాయిదాల పద్ధతిలో చెల్లిస్తుండగా, సకాలంలో మంజూరు చేయకుండా సంవత్స రాల తరబడి నిలిపివేస్తున్నారు. ఇవన్నీ దాచిపెట్టి బ్రహ్మాండంగా చేశామని చెప్పుకోవడం గత పాలకుల పైత్యానికి పరాకాష్టగా చూడాలి. శ్వేతపత్రాలపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రకటనలపై ఎదురుదాడి చేసినా ఇప్పుడు నిజాలు దాగవు. ఆర్థిక పరిస్థితి ఇంతగా దిగజారలేదని ..చెప్పితే ప్రజలు నమ్మరు. అవన్నీ కూడా అధికారులు తయారు చేసి ఇచ్చినవే. గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి విద్యుత్ సంస్థలు, ఇతరులకు పెద్ద ఎత్తున బకాయి పెట్టింది. అప్పులు తెచ్చుకొనే అవకాశాలన్నింటినీ వాడుకొని కొత్తగా పుట్టకుండా చేసింది. వడ్డీ, అసలు వాయిదాలకే పరిమితంగా తీసుకొనే అప్పు సరిపోదు. రైతుబంధు పథకంలో పెద్ద రైతులకు మినహాయిస్తామని చెప్పినందున దాని వలన పెద్దగా మిగిలేదేమీ వుండదు. చేయాల్సిన అప్పులు చేసి..ఆస్తులు సృష్టించామంటే ఎవరు కూడా నమ్మరు. ఈ క్రమంలో ఫిబ్రవరిలోనే పా÷-లమెంట్ నోటిఫికేషన్ వస్తుందని చెబుతున్నారు. గనుక అప్పటి వరకు శ్వేత పత్రాలు, వాటి మీద చర్చ సాగుతుంటుంది. ప్రజల్లో కూడా ఆలచన వస్తుంది. కెసిఆర్ ప్రభుత్వం తన ఆడంబరం కోసం అప్పులు చేశారన్నది అక్షరసత్యం. కళ్లముందు కనిపిస్తున్న నిప్పులాంటి నిజం. విద్యుత్ సంస్థలకు బకాయిలు పెట్టినందుకు గత ప్రభుత్వాన్ని విమర్శించాల్సిందే.

# రాజధాని లేని రాష్ట్రంగా ఐదేళ్లు

## మూడు రాజధానుల ముచ్చటా ముగిసినట్లే - శ్రీబాగ్ ఒప్పందం ఉన్నా పట్టించుకోని పాలకులు




విజయవాడ,డిసెంబర్28
అనుకున్నట్లుగానే ఎపి ఐదేళ్ల పాటు రాజధాని లేకుండా చరిత్రలో నిలిచిపోయింది. అటు వైజాగ్ కాకుండా..ఇటు మూడు రాజధానులు కూడా లేకుండా పోయింది. రాయలసీమ ప్రజలు కేవలం హైకోర్టును మాత్రమే కోరుకోవడం లేదని పలు సందర్భాల్లో వెల్లడయ్యింది. మద్రాస్ నుంచి విడవడ్డప్పుడు కర్నూలును తాత్కాలిక రాజధాని చేసి మోసం చేశారని, పూర్తిస్థాయి రాజధాని చేసివుంటే బాగుండేదన్న అభిప్రాయం నేటికీ ఉంది. కర్నూలులోనే రాజధాని ఎందుకు ఉండకూడదన్న భావనలో సీమప్రజలు ఉన్నారు. తొలి ఆంధ్రాకు కర్నూలు రాజధానిగా ఉన్నదందున ఇప్పుడు వివాదాల నేపథ్యంలో ఇక్కడే రాజధాని రావాలన్న డిమాండ్ వచ్చింది. అయితే ఐదేళ్ల పుణ్యకాలం గడచిపోతున్నది. మూడు రాజధానుల పేరుతో మభ్య పెట్టే బదులు శ్రీబాగ్ ఒడంబడిక మేరకు కర్నూలును పూర్తిస్థాయి రాజధానిగా చేసివుంటే సీమ అభివృద్ధికి బాటలు పడేవి. లేదా వైజాగ్‌ను రాజధాని చేసినా ఈపాటికి అక్కడా అభివృద్ధి జరిగివుండేది. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి కర్నూలు రాజధాని అయింది.1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడడంతో హైదరాబాద్ రాజధాని నగరమైంది. అప్పుడెలాగూ సాధ్యం కాలేదు కనక మళ్లీ కర్నూలుకు రాజధాని భాగ్యం కలిగించడం ద్వారా విశాల ప్రయోజనం చేకూర్చాలన్న డిమాండ్ వచ్చింది. దీంతో వెనకబాటు నిర్మూలన జరుగుతుందని ఆశిస్తున్నారు. సీమ నాయకులు అనేకులు తాజాగా చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే ప్రజల మనోగతం అర్థం చేసుకోవచ్చు. విశాలాంధ్ర రాష్ట్రంగా అరవై యేళ్ళకు పైగా కొనసాగిన ఆంధ్రప్రదేశ్ విభజనతో తెలుగునేల రెండుగా విడిపోయాక కర్నూలు వాసుల్లో మళ్లీ పాత డిమాండ్ తెరపైకి వచ్చింది. కేవలం హైకోర్టు ఏర్పాటుతో తమను మరోమారు మభ్యపెట్టే ప్రయత్నాల పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోస్తాంధ్రలోని తొమ్మిది జిల్లాలు, రాయలసీమలోని నాలుగు జిల్లాలు ఉన్నాయి. సమైక్యాంధ్ర ఉద్యమం జరిగిన రోజుల్లో రాయలసీమ ప్రజలు తమ సొంత లాభాల గురించి ఏ మాత్రం ఆలోచించలేదు. తెలుగు ప్రజలంతా సమైక్యంగా ఉంటూ వెనుక బడిన ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ఉద్యమించారు. సీమ ప్రయోజనాల కోసం గొంతెత్తి ఉంటే సీమ వాసులకు ఈ దుస్థితి ఉండేది కాదు. పోలవరం లాగా రాయలసీమ డిమాండ్లన్నీ విభజన బిల్లులోనే అధికారికంగా వచ్చి ఉండేవి. రాజధాని, సాగు జలాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, మౌలిక వసతులు తదితర అనేక అంశాలపై వారు ఇంతకాలం మౌనంగా ఉన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. రాయలసీమలోనే రాజధాని అంటూ గళం విప్పుతున్నారు. కాదంటే ప్రత్యేక సీయమ అన్న నినాదాం కూడా వచ్చింది. ద
నీరు, భూమి, అటవీ ప్రాంత వినియోగం, సహజ వనరులు, రాబోయే రోజుల్లో పట్టణ అభివృద్ధికి గల అవకాశాలు, రవాణా సౌకర్యాలు, ఇతర ప్రాంతాలతో అనుసంధానం తదితర అంశాలను వీరు ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మించే ప్రాంతంలో మనుగడలో ఉండే వ్యవసాయ క్షేత్రాలకు నష్టం వాటిల్ల కుండా, ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలకు గురికాకుండా, పర్యావరణానికి హానికరం కాకుండా ఉండేలా అవకాశాలు సీమలోనే ఎక్కువన్న బావన ఉంది. కేవలం భౌతిక, సాంకేతికమైన అంశాల ఆధారంగానేకాక, చారిత్రక, ప్రాంతీయ తదితర సామాజిక అంశాల ఆధారంగా కూడా రాజధాని ఎంపిక జరిగితే మంచిదని అంటున్నారు. తుంగభద్ర, కృష్ణా జలాల నుంచి రాయలసీమలోని ఏ ప్రాంతానికైనా, తాగు, సాగునీటిని ఎంతైనా సరఫరా చేయవచ్చు. సీమ భూభాగంలో పాతికవంతు ఉన్న అటవీప్రాంతాల్ని వినియోగించు కోవచ్చు. సాగులోని వ్యవసాయ భూములకు ఏ మాత్రం నష్టం వాటిల్ల కుండా ఎవరికీ ఇబ్బంది లేకుండానే ప్రైవేటు, ప్రభుత్వ భూములను వేల ఎకరాలు సేకరించవచ్చు. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల మధ్యన మరో మహానగరంగా రాజధానిని విస్తరింపజేయవచ్చని ఈ ప్రాంత నేతల డిమాండ్‌గా ఉంది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకర భూకంపాలు రావటానికి అవకాశాలు ఉన్నాయని భూగర్భ శాస్త్ర నివేదికలు చెబుతున్నాయి. అలాంటి చోట రాజధాని నిర్మించి బిక్కుబిక్కు మంటూ బతుకీడ్చటం కంటే కర్నూలు అందుకు తగిన నేల అని స్థానిక నేతలు వాదిస్తున్నారు. శ్రీ బాగ్ ఒడంబడిక మేరకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే రాయలసీమలో రాజధాని కృష్ణ, తుంగభద్ర జలాల్లో ప్రధానవాటా, విశ్వవిద్యాలయాలు, శాసనసభలో సమప్రాధాన్యం తదితర అనేక అంశాలపై ఆంధ్ర రాయలసీమ పెద్ద మనుషుల మధ్య పరస్పర నమ్మకం, విశ్వాసం ఆధారంగా ఒప్పందం జరిగింది.

# ఎన్జీవో ముసుగులో అక్రమాల ప్రచారం

## సొంతానికి నిధుల దుర్వినియోగం -స్వతంత్ర వ్యవస్థ పర్యవేక్షణకు డిమాండ్

న్యూఢిల్లీ,డిసెంబర్28 విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) మరింత పదను కానుంది. నిధుల దుర్వినియోగం, మతమార్పిళ్లు తదితర కారణాలతో దీనిని పటిష్టం చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న కారణంగా గతేడాది 20వేల ఎన్జీవోలకు కేంద్రప్రభుత్వం సంబంధిత లైసెన్సులు రద్దుచేసింది. కొన్ని ఎన్జీవో సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయన్నది వాస్తవం. అక్రమాలకు విదేశీ నిధులతో పాల్పడే వారి పీక నొక్కాల్సిందే. నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొనసాగిన ఈ తీరుతో దేశంలో ప్రస్తుతం 13వేల ఎన్జీవోలకు మాత్రమే విదేశీ నిధులు అందుకొనే అర్హత మిగిలింది. ఎన్జీవోల పనితీరు, లావాదేవీలకు సంబంధించి ఏడాదికాల ం గా జరుగుతున్న సమీక్ష ఇంకా కొనసాగు తోంది.




భారతదేశపు ఎఫ్‌సీఆర్‌ఏ చట్టం అంతర్జాతీయ ప్రమాణాలకు పూర్తి భిన్నంగా, అత్యంత అమానవీయంగా ఉన్నదన్నది విమర్శ. దీనిని రద్దుచేసి ఎన్జీవోల సర్వవ్యవహారాలనూ నియంత్రించడానికి బార్‌కౌన్సిల్ తరహాలో ఒక జాతీయస్థాయి స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలని అంటున్నారు. మూలవాసుల సమస్యలు, పర్యావరణం సహా ప్రభుత్వాలు బేఖాతరుచేస్తున్న పలు ప్రధాన సమస్యలను స్వచ్ఛందసంస్థలే నెత్తికెత్తుకుంటున్నాయి. మత మార్పిళ్ళ కోసం, మత ఉద్రిక్తతల కోసం, ప్రభుత్వంపై విరుచుకుపడటం కోసం విదేశాల్లోని కొన్ని సంస్థల నుంచి ఈదేశంలోని కొన్ని ఎన్జీవోలకు భారీ విరాళాలు అందుతున్నాయంటూ నిఘావర్గాలు హెచ్చరించినట్టు సమాచారం. దేశంలో పలు రాష్ట్రాల్లో కొన్ని ప్రత్యేక అల్లర్ల వెనక విదేశీ హస్తం ఉందన్న విషయాలు కూడా బయటపడ్డాయి. పౌరసమాజం నుంచి కొందరు ప్రముఖులు ఖండిస్తూ ప్రకటనలు చేశారు. ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సులు రద్దుచేయడంలోనూ, రెన్యువల్ చేయకపోవడంలోనూ అనుసరిస్తున్న పద్ధతులు పారదర్శకంగా లేనందుకు జాతీయ మానవహక్కుల సంస్థ ప్రభుత్వానికి నోటీసు కూడా జారీ చేసింది. అయితే, ప్రభుత్వం వీటన్నింటినీ బేఖాతరు చేస్తూ ముందుకు పోతున్నది. ఎఫ్‌సీఆర్‌ఏ ప్రభుత్వం చేతిలో ఉన్న అత్యంత బలమైన ఆయుధం. 1976లో ఇందిరాగాంధీ ఈ చట్టాన్ని చేసినప్పుడు అందులో రాజకీయపార్టీలూ, న్యాయమూర్తులు, ఎంపీలు ఉన్నారు. ప్రచ్ఛన్నయుద్ధ కాలం కనుక దేశీయ వ్యవహారాల్లోనూ, రాజకీయా ల్లోనూ విదేశీహస్తం లేకుండా చూడడం దీని లక్ష్యం. అనంతరం ఆర్థిక సంస్కరణల పేరిట ఈ విదేశీ హస్తంతో చేతులు కలిపాం. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న బహుళజాతి సంస్థ 'వేదాంత' దేశీయ విభాగం నుంచి విరాళాలు అందుకున్నందుకు 2014లో ఢిల్లీ హైకోర్టు కాంగ్రెస్, బీజేపీలను చీవాట్లు పెట్టింది. ప్రభుత్వాన్నీ, ఎన్నికల సంఘాన్నీ చర్యలు తీసుకోమన్నది. చర్యలు లేకపోగా, 2010 నాటి చట్టాన్ని తమకనుగుణంగా గత ఏడాది సవరించింది. దీంతో రాజకీయ పార్టీలకు దేశీమార్గాల ద్వారా భారీగా విదేశీనిధులు అందుకొనేందుకు మార్గం సులభమైంది. ఇందిరాగాంధీ చట్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం 2010లో చేసిన సవరణల కారణంగా ఎన్జీవోలపై ప్రభుత్వం విరుచుకుపడటానికి వీలు కలిగింది. జీవితకాలపు లైసెన్సు స్థానంలో ఐదేళ్ళకోమారు రెన్యువల్ చేసుకోవాలన్న నిబంధన వచ్చింది. ఇందువల్ల, ప్రభుత్వం ఇప్పుడు ఏ చర్యా తీసుకోకుండానే పదివేల లైసెన్సులను మురగ బెట్టేందుకు వీలుకలిగింది. విదేశీనిధుల్లో యాభైశాతం కంటే ఎక్కువ నిర్వహణకు వాడకూడదన్న నియమం అనేక సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడానికీ వీలు కల్పించింది. ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సుల రద్దుజాబితాలో తీస్తా సెతల్వాద్, షబ్నమ్ హష్మీకి చెందిన సంస్థలతో పాటు ప్రముఖ న్యాయవాది ఇందిరా జైసింగ్ సంస్థ కూడా ఇటీవలే వచ్చిచేరింది. నవ్‌సర్జన్‌ట్రస్టు విదేశాల్లో భారత ప్రభుత్వాన్ని దళిత వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నదని నిఘావర్గాలు సమాచారం ఇవ్వడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా ఇలాంటి వాటి వ్యవహారాన్ని నిక్కచ్చిగా నిజం తేల్చాల్సిందే.

# జనవరి 1 నుంచి నుమాయిష్

## ఎగ్జిబిషన్ ప్రారంభానికి ఏర్పాట్లు - రూ.40గా టిక్కెట్ ధర ఖరారు

హైదరాబాద్,డిసెంబర్28: హైదరాబాద్నుమాయిష్‌కు రంగం సిద్ధం అయ్యింది. జనవరి 1 నుంచి ప్రారంభం కానుంది. 2,400 స్టాళ్లు.. 46 రోజులు.. అతి పెద్ద పారిశ్రామిక ప్రదర్శన 'నుమాయిష్' కోసం భాగ్యనగరం సిద్ధమవుతోంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జనవరి 1న 83వ 'నుమాయిష్' ప్రారంభానికి ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దేశంలోని పలు రాష్ట్రాల ఉత్పత్తులతో పాటు తెలంగాణ, ఏపీలకు చెందిన పలు ఉత్పత్తులు, ప్రభుత్వాల స్టాళ్లు ఏర్పాటు కానున్నాయి. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకూ 'నుమాయిష్' ప్రదర్శన సాగనుంది. 'నుమాయిష్' ఎగ్జిబిషన్ లో అన్ని రకాల వస్తువులు ఒకే చోట లభ్యమవుతాయి. నగరంలో దొరకని పలు రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. దుస్తులు, మంచాలు, కిచెన్ సామాగ్రి, వివిధ రకాల దుప్పట్లు, కశ్మీరీ డ్రై ఫ్రూట్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు, కొత్త తరహా ఫర్నీచర్స్, మల్టీ పర్పస్ ఉపకరణాలు అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ స్టాల్స్, ఫుడ్ కోర్టులు, సందర్శకులను అలరించేందుకు అమ్యూజ్మెంట్ పార్క్ ఇలా అన్నీ ఎగ్జిబిషన్ లో కొలువుదీరనున్నాయి. ఇప్పటికే దాదాపు స్టాళ్ల కేటాయింపులు పూర్తి కాగా, పలు స్టాళ్ల నిర్మాణానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎగ్జిబిషన్ ను సందర్శించే వారి కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తోంది. ఎగ్జిబిషన్ కు వచ్చే వారిని గోషామహల్, అజంతా గేట్, గాంధీభవన్ గేట్ల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి లోపలికి అనుమతిస్తారు. టికెట్ ధర రూ.40గా నిర్ధారించారు. వినోదాత్మకమైన పలు విభాగాలు అందుబాటులో ఉంటాయి. ఎగ్జిబిషన్ కు వచ్చే సందర్శకుల కోసం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆహ్లాదకర వాతావరణంలో అందరూ మెచ్చేలా 'నుమాయిష్' సాగుతుందని ఎగ్జిబిషన్ సొసైటీ కోశాధికారి ఏనుగుల రాజేందర్ కుమార్ తెలిపారు. 33 సబ్ కమిటీల ద్వారా ఎగ్జిబిషన్ విజయవంతంగా కొనసాగిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సబ్ కమిటీల ప్రతినిధులు తగిన చర్యలు తీసుకుంటారని సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్ చెప్పారు. ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విద్యా రంగ వ్యాప్తికి కృషి చేస్తున్నామని ఎగ్జిబిషన్ కార్యదర్శి బి.హన్మంతరావు చెప్పారు. ముఖ్యంగా మహిళా కళాశాలలు, పాలిటెక్నిక్, ఫార్మసీ, ఇంజినీరింగ్, డిగ్రీ, ఐటీఐ కళాశాలలను స్థాపించి విద్యా వ్యాప్తికి నిరంతరం పాటు పడుతున్నామని పేర్కొన్నారు.

1938వ సంవత్సరంలో ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నేతృత్వంలో ప్రారంభమైన ఈ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన అప్పట్లో నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించేవారు. ఆ తర్వాత 1946లో నాంపల్లిలోనూ ఎగ్జిబిషన్ మైదానంలోని 26 ఎకరాల సువిశాల స్థలంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న 'నుమాయిష్' కార్యక్రమానికి దేశ, విదేశాల్లో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారు చేసిన ఉత్పత్తులకు విస్తృత ప్రచారం లభించడం సహా, వాటి విక్రయాలకు సైతం ఈ ఈవెంట్ కేంద్రంగా నిలుస్తోంది. ప్రతి ఏడాది దాదాపు 25 లక్షల మంది సందర్శకులు ఎగ్జిబిషన్ ను సందర్శిస్తారు.

# శబరి ఆలయం తాత్కాలికంగా మూసివేత

## - 30న సాయంత్రం తెరుచుకోనున్న ఆలయం
## 14న మకర విళక్కు పూజలకు ఏర్పాట్లు



పట్టణంతిట్ట,డిసెంబర్28శబరిమల అయ్యప్ప సన్నిధానం తాత్కాలికంగా మూతపడింది. 41 రోజుల మండల పూజలు చేసిన తర్వాత.. తీర్థయాత్ర తొలి విడత ముగిసింది. ఆలయాన్ని తిరిగి ఈనెల 30న శనివారం తెరుస్తారు. జనవరి 14న మకర విళక్కు పూజలు నిర్వహిస్తారు. అనంతరం జనవరి 20 న ఆలయాన్ని తిరిగి మూసేస్తారు. ఈ మేరకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మణికంఠునడిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ప్రధాన అర్చకులు ఈ పూజలు నిర్వహించారు. కలశాభిషే కం, కలభాభిషేకం కార్యక్రమాలు చేపటా ్టరు. ఈ పూజలకు శబరిమల ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు కీలక సభ్యులు సైతం హాజరయ్యారు. ఈ పూజతో.. 41రోజుల పాటు సాగే వార్షిక తీర్థయాత్ర సీజన్? తొలి విడత ముగిసింది. మూడురోజుల విరామం అనంతరం ఆలయాన్ని మళ్లీ తెరవను న్నారు. డిసెంబర్ 30న సాయం త్రం 5 గంటలకు ఆలయాన్ని మకరవిళక్కు కార్యక్రమం కోసం తెరుస్తారు. దీంతో తీర్థయాత్ర రెండో విడత ప్రారంభం కానుంది. 2023 జనవరి 14న మకరవిళక్కు పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత జనవరి 20న ఆలయాన్ని మళ్లీ మూసేస్తారు. దీంతో వార్షిక తీర్థయాత్ర సీజన్ ముగుస్తుంది. కాగా.. ఈ 41 రోజుల్లో లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు కేరళ దేవాదాయ శాఖ మంత్రి రాధాకృష్ణన్ ప్రకటనలో తెలిపారు. మండల పూజల రోజుల్లో ఆలయానికి భారీగా ఆదాయం వచ్చింది. ప్రత్యేక పూజల సమయంలో శబరి గిరులు అయ్యప్ప నామస్మరణతో మారుమోగాయి.




## నైట్‌లో ముంబయి మొదటిస్థానం.. వీకెండ్‌లో..

ట్యాక్సీ సర్వీసులను అందించే ఉబర్ సంస్థ 2023లో చేసిన పర్యటనలకు సంబంధించి ఆసక్తికర విషయాలను విడుదల చేసింది. ఈ ఏడాది ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) బెంగళూరు, హైదరాబాద్, ముంబై, కోల్‌కతా, పుణెల్లో ఎక్కువ మంది రైడ్ బుక్ చేసినట్లు సంస్థ వెల్లడించింది.

రాత్రి సమయంలో వచ్చిన బుకింగ్‌ల విషయానికొస్తే.. ముంబయి మొదటిస్థానంలో నిలిచింది. వీకెండ్‌లో మాత్రం కోల్‌కతాలోని ప్రజలు ఎక్కువగా బుక్ చేసుకున్నారు.
2023 సంవత్సరానికిగాను ఉబర్ రైడ్స్ రికార్డు స్థాయిలో 6800 కోట్ల కిలోమీటర్లలో సేవలందించిందని తెలిపింది. ఇది దేశంలోని మొత్తం రోడ్ నెట్‌వర్క్‌లో వెయ్యి రెట్లు అని కంపెనీ పేర్కొంది.




# షావోమీ విద్యుత్ కారు ఆవిష్కరణ..

## ఒక్క ఛార్జ్‌తో 800 కి.మీ..!



బీజింగ్: చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షావోమీ గురువారం తమ తొలి విద్యుత్ కారును ఆవిష్కరించింది. బీజింగ్‌లో జరిగిన కార్యక్రమంలో కంపెనీ సీఈఓ 'లీ జున్' దీన్ని పరిచయం చేశారు.
ఎస్‌యూ7 పేరిట వస్తున్న ఈ సెడాన్‌లో ఉన్న ఆపరేటింగ్ సిస్టమ్‌ను.. కంపెనీ ప్రముఖ ఫోన్లతో అనుసంధానమయ్యేలా రూపొందించారు. చైనాలో దిగ్గజ కంపెనీలుగా పేరొందిన 'కాన్‌టెంపరరీ యాంపరెక్స్ టెక్నాలజీ', బీవైడీ నుంచి తీసుకున్న బ్యాటరీలను ఈ కార్లలో వినియోగిస్తున్నారు.
వచ్చే 15-20 ఏళ్లలో ప్రపంచంలో తొలి ఐదు దిగ్గజ వాహన తయారీ సంస్థల్లో ఒకటిగా నిలుస్తామని లీ జున్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కారుని 'సెల్-టు-బాడీ' టెక్నాలజీతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. దీంతో బ్యాటరీని నేరుగా వాహన నిర్మాణానికే అనుసంధానం చేసినట్లు వివరించారు. ఫలితంగా కారు దృఢత్వం పెరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే కంపెనీ రూపొందించిన అనేక యాప్‌లకు ఈ కారులో యాక్సెస్ ఉంటుందన్నారు.
ఈ కారు ఎస్‌యూ7, ఎస్‌యూ7 మ్యాక్స్ పేరిట రెండు వేరియంట్లలో లభించనుంది. ఎస్‌యూ 7 విషయానికి వస్తే.. 0-100 %ఎఎజూష్త్ర% వేగాన్ని 5.28 సెకన్లలో అందుకుంటుందని కంపెనీ తెలిపింది. అలాగే ఒక్కసారి ఛార్జ్ చేస్తే 668 కిలోమీటర్లు వెళ్తుంది. గరిష్ఠ వేగం 210 కి.మీ/గం. అత్యధికంగా 400 ఎన్‌ఎం టార్క్ వద్ద 299 పీఎస్ శక్తిని విడుదల చేస్తుంది. మరోవైపు ఎస్‌యూ7 మ్యాక్స్ 2.78 సెకన్లలో 0-100 %ఎఎజూష్త్ర% వేగాన్ని అందుకుంటుంది. ఒక్క ఛార్జింగ్‌తో 800 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. దీని గరిష్ఠ వేగం 265 కి.మీ/గం. 838 ఎన్‌ఎం టార్క్ వద్ద 673 పీఎస్ శక్తిని ఉత్పత్తి చేస్తుంది.

# నూతనసంవత్సర సందర్భంగా ప్రపంచ వీక్షణం

## 2024 ఆనందంగా ప్రారంభించానికి అందమైన ప్రదేశాలు ఏమిటో తెలుసుకోండి





చలి చల్లగా కప్పేస్తుంటే, ఈ సెలవుల సీజన్‌లో, అనేక హృదయాలు ప్రపంచాన్ని చుట్టేయాలి అనే ఆశతో ఉంటాయి. ప్రత్యేకించి సంవత్సరం ముగియనున్న ఈ సమయంలో కొత్త సంవత్సరానికి ఒక అద్భుతమైన ప్రదేశంలో స్వాగతం పలకాలి అని ఈ హృదయాలు తపిస్తూ ఉంటాయి.సాంస్కృతిక కేంద్రాల నుండి అందమైన సాగరతీరాలు, యూరోపియన్ పర్యాటనా స్థలాల వరకు, ప్రతీ ఒక్కటి ఒక కొత్త అనుభవాన్ని అందించడానికి సిద్ధమయ్యే మీ కోసం వేచి చూస్తున్నాయి. మీ పర్యాటన ఆశక్తులకు అనుగుణంగా, మీకు నచ్చిన ప్రదేశాన్ని ఎంచుకోండి. ప్రకృతితో మైమరపించే ప్రదేశాల నుండి కొత్త సంస్కృతులను పరిచయం చేసే ప్రదేశాల వరకు, ప్రతీ హృయానికి నచ్చే ప్రదేశాలు ఉన్నాయి.ఆలస్యం ఎందుకు, ఈ నూతన సంవత్సర సంబరాల కోసం ఉత్తమ ప్రదేశాలు ఏమిటో చూద్దాం రండి:

**ప్రకృతి అద్భుతాలు**

మాల్దీవులు నీటిపై తేలే బంగ్లాల నుండి అద్దం లాంటి నీటి వరకు, ప్రకృతిలో పారవశ్యం కోరుకునే వారికి మాల్దీవులు సరైన గమ్యం. స్పా ట్రీట్‌మెంట్లు, మనోహరమైన సూర్యాస్తమయ సమయాలతో ఈ పగడపు దీవులలో తేలియాడండి. పోకారా హిమాలయాలలో ఉన్న పోకారా మిమ్మల్ని మైమరిపించే అన్నపూర్ణా అలాగే మాచాపుచారేతో సిద్ధంగా ఉంది. ఫివా సరస్సుపై బోటు షికారు చేయండి, వరల్డ్ పీస్ పగోడా సందర్శించండి అలాగే ట్రెక్కింగ్ చేసి ఆస్వాదించండి.
బాలీ బాలీ తన ప్రత్యేకమైన బాలీనీస్ హిందు సంస్కృతికి పేరు గాంచిది. ఇది తనాహ్ లోట్ అలాగే ఉలువాటు వంటి అద్భుతమైన గుడులలో ప్రతిబింబిస్తుంది. పచ్చని వరిపైరు టెర్రేస్‌లను, ప్రశాంతమైన బీచ్‌లను అలాగే ప్రఖ్యాతిగాంచిన మంకీ ఫారెస్ట్ సాంక్చువరిని ఆస్వాదించి ఆనందించండి.. చిన్న సలహా: మీ ఫోన్ నంబర్ మార్చాల్సిన అవసరం లేకుండానే మీ పర్యాటనలలో మైమరచిపోండిమీరు నూతన సంవత్సరం జరుపుకోవడానికి ఈ కొత్త ప్రదేశాలను ఆస్వాదిస్తూ ఉన్నప్పుడు, మీ మొబైల్ సిగ్నల్ లేకపోవడం వంటి చిన్న విషయం మీ ఆనందాన్ని దూరం చేయకూడదు. అంతర్జాతీయ రోమింగ్
ఎలాంటి ఇబ్బంది లేని కనెక్టివిటీ అందిస్తూ, మీరు నీటి లోపల చేసే సాహసాలను, పర్వతాల అధిరోహణను, సంస్కృతులను తెలుసుకోవడాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచానికి షేర్ చేసుకునే సౌలభ్యం కల్పిస్తుంది. మీ %వా×వీ% కార్డ్ మార్చాల్సిన అవసరం లేకుండానే రోమింగ్ ప్రయోజనాలను యాక్టివేట్ చేసుకోండి, ప్రతీ క్షణాన్ని ఆస్వాదించండి.

**సంస్కృతి పట్టుకొమ్మలు**

బార్సిలోనా బార్సిలోనా ఆంటోనీ గాడీ చిత్రాలను ప్రదర్శిస్తుంది, సగ్రాడా ఫ్యామిలి అలాగే పార్క్ గుల్‌తో సహా. లా రాంబ్లాలో సరదాగా నడవండి, కటలన్ వంటకాలను రుచి చూడండి అలాగే లా బాక్విరియా మార్కెట్‌లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించండి.



## 2వ ర్యాంక్‌లో ఫిల్ సాల్ట్..

ఐసీసీ కొత్త టీ20 ర్యాంకింగ్ జాబితాను ప్రచురించింది. బ్యాటర్ల జాబితాలో ఈసారి కూడా టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అగ్రస్థానంలో నిలిచాడు. అయితే ఇంగ్లండ్ స్టార్ ఫిల్ సాల్ట్ ఏకంగా 88 స్థానాలు ఎగబాకి 2వ స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు ఫిల్ సాల్ట్ 90వ ర్యాంక్‌లో ఉన్నాడు. అయితే వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో 2 భారీ సెంచరీలతో మొత్తం 331 పరుగులు చేసిన సాల్ట్.. ఇప్పుడు టీ20 బ్యాటర్ల జాబితాలో 2వ స్థానానికి చేరుకున్నాడు. టీ20 బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఈ ఐపీఎల్ వేలంలో అసలు అమ్ముడుపోలేదు. గత సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఆడిన సాల్ట్ ఈసారి 1.5 కోట్ల తో ఐపీఎల్ పేరు నమోదు చేసుకున్నాడు. అయితే ఈ బేస్ ధరతో సాల్ట్‌ను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. ఇప్పుడు ఐసీసీ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. మరి ఇప్పుడైనా ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఈ ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్‌పై ఆసక్తి చూపిస్తాయో లేదో చూడాలి. కాగా టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ అగ్రస్థానంలో ఉన్నాడు. అలాగే రషీద్ ఖాన్ రెండో స్థానంలో నిలిచాడు. టీమిండియా స్పిన్నర్ రవి బిష్ణోయ్ మూడో స్థానంలో నిలిచాడు. ఇక వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజాం మొదటి స్థానంలోకొనసాగుతున్నాడు. టీమిండియా ప్రిన్స్ రెండో స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో విరాట్ కోహ్లీ (3), రోహిత్ శర్మ (4), డేవిడ్ వార్నర్ (5) ఉన్నారు. టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్‌లో రవిచంద్రన్ అశ్విన్ టాప్ ప్లేస్‌లో ఉండగా, ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# రోహిత్ శర్మ అలా చేయాల్సింది కాదు!



సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా వెనుకబడింది. తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులకు ఆలౌట్ అయిన భారత్.. దక్షిణాఫ్రికాను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో విఫలమైంది. రెండో రోజు ఆట ముగిసేసరికి దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 256/5 స్కోరు చేసింది. ఓపెనర్ డీన్ ఎల్గర్ (140 నాటౌట్) సెంచరీతో చెలరేగగా, డేవిడ్ బెడింగ్‌హామ్ (56) హాఫ్ సెంచరీ బాదాడు. భారత బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేదు. బౌలర్లను వినియోగించుకోవడంలో కెప్టెన్ రోహిత్ శర్మ వ్యూహం బెడిసి కొట్టిందని టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. రవిశాస్త్రి మాట్లాడుతూ 'రెండో రోజు లంచ్ బ్రేక్ సమయానికి దక్షిణాఫ్రికా 49/1 స్కోరుతో ఉంది.

లంచ్ తర్వాత మ్యాచ్ ప్రారంభమైనప్పుడు ప్రసిధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్‌తో రోహిత్ శర్మ బౌలింగ్ చేయించాడు. ఓపెనింగ్ స్పెల్ వేసిన జస్ప్రీత్ బుమ్రా, మొహ్మద్ సిరాజ్‌ను పక్కన పెట్టాడు. ఇదే వ్యూహాత్మక తప్పిదం.

సెషన్‌ను టాప్ బౌలర్లతో ఆరంభించాలి. నేను కోచ్‌గా ఉన్నప్పుడు ఇదే చేశాం. రెండో సెషన్ ఆరంభంలో భారత్ చేసిన అతిపెద్ద పొరపాటు ఇదే. రోహిత్ అలా చేయాల్సింది కాదు' అని అన్నాడు. సంజయ్ మంజ్రేకర్ కూడా ఇదే అభిప్రాయాన్న వ్యక్తం చేశాడు.
భారత జట్టు ఈ విషయంలో పొరపాటు చేసిందని.. కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ తప్పకుండా దీనిపై దృష్టిసారించాలన్నాడు. లంచ్ బ్రేక్ సమయంలో ఇద్దరూ మాట్లాడుకునే ప్రసిధ్, శార్దూల్‌తో బౌలింగ్ చేయించి ఉంటారని మంజ్రేకర్ పేర్కొన్నాడు. దీనిపై దక్షిణాఫ్రికా మాజీ పేసర్ వెర్నాన్ ఫిలాండర్ మాత్రం విభిన్నంగా స్పందించాడు. జస్ప్రీత్ బుమ్రాకు కాస్త విశ్రాంతినివ్వాలని రోహిత్, రాహుల్ భావించి ఉంటారన్నాడు.

## ఆఫ్ఘనిస్తాన్‌తో టీ 20 సిరీస్‌కు భారత జట్టుఎంపిక పై కసరత్తు



దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ తర్వాత, భారత క్రికెట్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనుంది. ఆ జట్టుతో మొత్తం మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ప్రతిష్ఠాత్మక ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024కు ముందు భారత్‌కు ఇదే చివరి టీ 20 సిరీస్. ఇదిలా ఉంటే భారత టీ20 కెప్టెన్లు హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, రుతురాజ్ గైక్వాడ్ గాయపడటంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ డైలమాలో పడింది. దీంతో కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై బీసీసీఐ సెలక్షన్ కమిటీ మల్లగుల్లాలు పడుతోంది. అయితే ప్రస్తుతమున్న సమచారం ప్రకారం.. ఆఫ్ఘనిస్తాన్ తో టీ20 సిరీస్ కు రోహిత్ శర్మ నే ఎంపిక చేయనున్నారట. 2022 టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే 2024 టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు సారథ్యం వహించాల్సిందిగా సెలక్టర్లు అలాగే బీసీసీఐ రోహిత్‌ని కోరుతోంది. కాబట్టి రోహిత్ మళ్లీ టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించే అవకాశముంది.జట్టుకు ఎవరు నాయకత్వం వహించాలో సెలెక్టర్లు నిర్ణయిస్తారు. మేము రోహిత్‌తో సుదీర్ఘంగా చర్చించాము. అతను %ఱ%20 ప్రపంచ కప్‌లో నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నాడు.




# హైదరాబాద్‌లో గేమ్ ఛేంజర్

## తదుపరి షెడ్యూల్ మొదలు పెట్టిన శంకర్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న గేమ్ ఛేంజర్ షూటింగ్ దశలో ఉంది. కాగా ఎప్పుడూ ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. లేటెస్ట్ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం గేమ్ ఛేంజర్ నయా షెడ్యూల్ షూటింగ్ నేడు హైదరాబాద్‌లో షురూ అయింది. శ్రీకాంత్, సముద్రఖని, ఎస్‌జే సూర్య ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని టాక్.. కాగా రాంచరణ్ త్వరలోనే సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడట. గేమ్‌ఛేంజర్‌లో రాజోలు భామ అంజలి, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, నవీన్ చంద్ర, శ్రీకాంత్, సముద్రఖని, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. రాంచరణ్ మరోవైపు ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో ఆర్‌సీ 16కు కూడా ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ మూవీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో సాయిపల్లవిని తీసుకున్నట్టు వార్తలు వస్తుండగా.. రాంచరణ్ టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# విజయ్‌కాంత్ మృతికి టాలీవుడ్ దిగ్భ్రాంతి

## చిరు,పవన్ కళ్యాణ్, మోమన్‌బాబుల సంతాపం

డీఎండీకే అధ్యక్షుడు, సినీ నటుడు విజయకాంత్ మరణం వార్తతో కోలీవుడ్‌తోపాటు సౌత్ సినిమా ఇండస్ట్రీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. సినీలోకం కెప్టెన్ అని పిలుచుకునే మనిషి దూరమయ్యాడంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ మేరకు పలు సినీ సెలబ్రిటీలు విజయకాంత్ కు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. 'మన 'పురట్చి కలైంగర్', 'కెప్టెన్' విజయకాంత్ ఇకలేరని తెలిసి గుండె బద్దలైనట్టయింది. ఆయన గొప్ప వ్యక్తి. మాస్ హీరో. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి. తెలివైన రాజకీయ నాయకుడు. డైరెక్ట్‌గా తెలుగు చిత్రాల్లో నటించనప్పటికీ ఇక్కడ కూడా ఎంతోమంది సినీ ప్రేమికుల ప్రేమను పొందారు. ఇప్పుడు తిరిగిరాని లోకాలకు వెళ్లి శూన్యాన్ని మిగిల్చారు. ఆయన అభిమానులకు, కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నా. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా' అని చిరంజీవి ట్వీట్ చేశారు. విజయకాంత్ గారు కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. కుటుంబ కథాంశాలతోపాటు సామాజిక, అంశాల మేళవింపుతో యాక్షన్ చిత్రాలు ఎక్కువ చేశారు. ఆపదలో ఉన్న వారిపట్ల మానవతా దృక్పథంతో స్పందించేవారు. ఆయనకు తొలి అడుగులో ఎదురైన ఫలితానికి అధైర్యపడక రాజకీయాల్లో నిలబడ్డారు. ఆయనకు సినీ సహచరుల నుంచి అవమానాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. ఆ తత్వంతోనే తమిళనాడు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షం వహించారు. విజయకాంత్ గారిని చివరిసారి 2014లో పార్లమెంట్ సెంట్రల్ హాల్లో కలిశాను. తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదగ్గ నాయకుడు అని ఎందరో భావించారు. ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని ఆయన సతీమణి శ్రీమతి ప్రేమలత గారు కొనసాగిస్తారని ఆశిస్తున్నానని పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. 'నా మిత్రుడు, దిగ్గజ నటుడు విజయకాంత్ మృతి చెందడం బాధాకరం. చెన్నైలో ఉన్నప్పుడు ఆయనతో లెక్కలేనన్ని క్షణాలు గడిపాను. ఎంతో స్నేహంగా ఉండేవాళ్లం.

ఆయనతో బంధం నా జీవితంలో ఓ ముఖ్యమైన భాగం. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని నటుడు, నిర్మాత డాక్టర్ మోహన్‌బాబు తెలిపారు. విజయకాంత్ గారి మరణం విచారకరం. ఆయన జ్ఞాపకాలతో ఆయన కుటుంబసభ్యులు సాంత్వన పొందాలని , భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు నటుడు రవితేజ తెలిపారు. నా మొదటి సినిమానే విజయకాంత్‌తో కలిసి నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఎన్నో సలహాలిచ్చారు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని నటుడు సోనుసూద్ తెలిపారు.




# ఈగిల్ నుంచి ఎండో పాట విడుదల

టాలీవుడ్ హీరో రవితేజ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం ఈగల్ కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్నాడు. అనుపమ పరమేశ్వరన్ , కావ్య థాపర్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్ అందిస్తున్నారు టీం మెంబర్స్. ఈగల్ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు. తాజాగా మేకర్స్ ఈగల్ నుంచి గల్లంతే గల్లంతే అంటూ సాగే రెండో పాటను మేకర్స్ లాంఛ్ చేశారు. రవితేజ, కావ్యథాపర్ మధ్య వచ్చే ఈ సాంగ్ ఫీల్ గుడ్ మెలోడీ ట్రాక్‌తో మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేసేలా సాగుతుంది. ఇప్పటికే లాంఛ్ చేసిన ఒజీటబీఓజీఈరజీ లిరికల్ వీడియో సాంగ్ ఊరమాస్ స్టెప్పులతో సాగుతూ అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఎంటర్‌టైన్ చేస్తోంది. ఈగల్‌లో నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఈగల్ పోస్టర్లు, స్టైలిష్ లుక్, ట్రైలర్ అప్‌డేట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విషం మింగుతాను.. విశ్వం తిరుగుతాను.. ఊపిరి ఊదుతాను.. కాపలా అవుతాను.. విధ్వంసం నేను.. విధ్వంసాన్ని ఆపే వినాశనం నేను.. అంటూ ట్రైలర్‌లో మాస్ మహారాజా రవితేజ స్టైల్‌లో సాగుతున్న మార్క్ డైలాగ్స్ అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

# సరిపోదా శనివారంలో కొత్త లుక్‌లో నాని



హీరో నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ రెండో సారి కలిసి పని చేస్తున్న 'సరిపోదా శనివారం' చిత్రం తాజా షెడ్యూల్ బుధవారం మొదలైంది. ఈ చిత్రంలో నాని పూర్తి స్థాయి యాక్షన్ పాత్ర పోషిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'గత నెలలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాం. బుధవారం నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభించాం. లెంగ్తీ షెడ్యూల్ ఇది. యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొనగా కొంత టాకీ పార్ట్ కూడా చిత్రీకరిస్తాం. ఈ సినిమాలో నాని రగ్గడ్ లుక్‌లో కనిపించి, అందరినీ అలరిస్తారు' అని నిర్మాతలు చెప్పారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతాన్ని సమకూరుస్తుండగా, మురళీ జి సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తామని నిర్మాతలు చెప్పారు.

# చిరంజీవే నా స్ఫూర్తిప్రదాత

## నటుడు విక్టరీ వెంకటేశ్

కలియుగ పాండవులు సినిమాతో దగ్గుబాటి ఫ్యామిలీ నుంచి హీరోగా సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు వెంకటేశ్ . కామెడీ, ఫ్యామిలీ, యాక్షన్.. ఇలా అన్ని ఎలిమెంట్స్‌తో కూడిన సినిమాలతో వినోదాన్ని అందించడం వెంకీ స్పెషాలిటీ. తన యాక్టింగ్‌తో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న వెంకటేశ్ ప్రస్తుతం వెంకీ 75 సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. తాజాగా వెంకీ మామ సినిమాటిక్ జర్నీ సెలబ్రేషన్ ఈవెంట్ నిర్వహించారు. ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా వెంకీ మాట్లాడిన మాటలు అందరిలో జోష్ నింపాయి. చిరంజీవి ఇక్కడ లేకుంటే నేను సినిమాల నుంచి తప్పుకొని ఇప్పటికే హిమాలయాలకు వెళ్లేవాడినంటూ చెప్పుకొచ్చాడు వెంకటేశ్. చిరంజీవి సుమార్ 9 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఖైదీ నం 150 సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టడం చూసి.. నా అభిమానులకు వినోదాన్ని పంచడం కొనసాగించాలని ఫిక్స్ అయ్యా. అప్పుడే ఖచ్చితంగా యాక్టింగ్ కొనసాగించాలని అనుకున్నా. యాక్టింగ్ ఇక ఆపను అంటూ వెంకీ మామ నుంచి ఆసక్తికర కామెంట్స్ వచ్చేసరికి ఆడిటోరియం అంతా అరుపులు, విజిల్స్, ప్రశంసలతో హోరెత్తిపోయింది. వెంకటేశ్ కాంపౌండ్ నుంచి యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న సైంధవ్ చిత్రానికి హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. సైంధవ్ జనవరి 13న సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది వెంకీ టీం. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్ మిషన్ నేపథ్యంలో సాగుతున్న ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్దిఖీ ఈ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే సైంధవ్ రోల్స్ ఇంట్రడక్షన్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది.లసైంధవ్‌లో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించనున్నారు. సైంధవ్ గ్లింప్స్ వీడియో ఇప్పటికే సినిమాపై అంచనాలు పెంచుతోంది. సైంధవ్ మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.

